Visakha Samacharam
MINI
FUNCTION HALL
100 Seating
Call : 93939 49345

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

విలేఖరులు కావలెను
విజయనగరం, పార్వతీపురం, శ్రీకాకుళం, పాలకొండ పట్టణాలకు విలేఖరులు కావలెను.
మేనేజర్
విశాఖ సమాచారమ్
సెల్ : 7013785256

RNI No.52722/90 సంపుటి : 35 సంచిక : 9 విశాఖపట్నం, 8 అక్టోబరు 2024 మంగళవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## ప్రధాని మోదీతో సీఎం చంద్రబాబు భేటీ



దిల్లీ: రెండు రోజుల హస్తిన పర్యటనకు వెళ్లిన ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు, ప్రధాని మోదీతో భేటీ అయ్యారు. మధ్యాహ్నం 1.30 గంటలకు హైదరాబాద్‌లోని బేగంపేట విమానాశ్రయం నుంచి ప్రత్యేక విమానంలో బయల్దేరి వెళ్లిన చంద్రబాబు.. దిల్లీ చేరుకొని నేరుగా ప్రధాని మోదీతో సమావేశమయ్యారు. అమరావతి, పోలవరం నిధులు, రాష్ట్రంలో వివిధ రహదారుల అభివృద్ధి, రైల్వేజోన్ శంకుస్థాపన, సెయిల్‌లో విశాఖ స్టీల్ విలీనం, ఇటీవల సంభవించిన వరద బాధితులను ఆదుకొనేందుకు కేంద్రం నుంచి సాయం తదితర అంశాలను చర్చిస్తున్నట్లు తెలుస్తోంది. విభజన హామీలు కూడా చర్చకు వచ్చినట్లు సమాచారం.

అనంతరం రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో సీఎం చంద్రబాబు భేటీ కానున్నారు. మంగళవారం ఉదయం 11.30 గంటలకు కేంద్ర మంత్రి గడ్కరీని కలవనున్నారు. సాయంత్రం పెట్రోలియం మంత్రి హర్‌దీప్ సింగ్ పురీతో భేటీ కానున్నారు. ఆ తర్వాత రాత్రి 8 గంటలకు కేంద్ర హోం మంత్రి అమిత్ షాతో, రాత్రి 11.15 గంటలకు నిర్మలా సీతారామన్‌తో సీఎం భేటీ కానున్నారు. కేంద్రం నుంచి రావాల్సిన నిధులు, ప్రాజెక్టుల నిర్మాణాలపై చర్చించే అవకాశముంది.

రెండు రోజుల హస్తిన పర్యటనకు వెళ్లిన ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు, ప్రధాని మోదీతో భేటీ అయ్యారు.

## వయో శ్రీ లబ్ధిదారులకు ఉపకరణాలు అందించిన జివిఎల్




విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): 60 సంవత్సరములు పైబడిన వయోవృద్ధులకు వయో శ్రీ యోజన పథకంలో భాగంగా సిరిపురంలోని విఎంఆర్‌డిఏ బాలల ప్రాంగణంలో జరిగిన ఉపకరణముల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్రీ జివిఎల్ ముందుగా జ్యోతి ప్రజ్వలన చేశారు.

ఈ సందర్భంగా వారు ప్రసంగిస్తూ 817 మంది వయో శ్రీ లకు 44 లక్షల రూపాయల విలువగల 3083 ఉపకరణములను అందజేశారు . ప్రధాని మోడీ దివ్యాంగుల , వయోశ్రీల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని, వీరికి ప్రభుత్వ పరముగా అన్ని రకాల సహాయ సహకారములు అందజేస్తున్నారని అన్నారు .

ఈ కార్యక్రమానికి అధ్యక్షురాలుగా ప్రభుత్వ వయోవృద్ధులు దివ్యాంగుల సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ జె.మాధవి వ్యవహరించారు. గౌరవ అతిథులుగా అలీమ్ కో డిప్యూటీ జనరల్ మేనేజర్ శ్రీ సంజయ్ సింగ్ మరియు శ్రీ రవిశంకర్ ( అలీమ్ కో ప్రోగ్రాం ఆఫీసర్ ) , భారతీయ జనతా పార్టీ ఆంధ్ర ప్రదేశ్ వైద్య విభాగం కన్వీనర్ రూపాకుల రవికుమార్ ప్రసంగించారు.

ఈ కార్యక్రమంలో లబ్ధిదారులకు వీల్ చైర్లు, వినికిడి యంత్రములు, నెక్ కాలర్, నీ బెల్ట్, నడుము బెల్టులు, రోలెటర్, క్లచ్చస్, ఎల్బో, వాకింగ్ స్టిక్ మొదలగునవి అందజేశారు.

## ఎమ్మెల్యే గంటాచే ప్రజా పరిష్కార వేదిక



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): గ్రీవెన్స్ పరిష్కారంలో భీమిలి నియోజకవర్గాన్ని రాష్ట్రానికే రోల్ మోడల్ గా నిలబెడతామని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాస రావు అన్నారు. ఆనందపురం ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో ఆయన స్వయంగా పాల్గొని ప్రజల నుంచి ఫిర్యాదులను, వినతి పత్రాలను స్వీకరించారు. ప్రతి వారం నియోజకవర్గంలోని భీమిలి రూరల్, ఆనందపురం, పద్మనాభం మండలాలు, భీమిలి, మధురవాడ జీవీఎంసీ జోనల్ కార్యాలయాల్లో ముందుగా చెప్పకుండా ఎక్కడో ఒక చోట గ్రీవెన్స్ కు హాజరవుతానని తెలిపారు. నెల రోజుల తర్వాత ఆనందపురం గ్రీవెన్స్ లో పాల్గొంటానని, ప్రజలిచ్చిన వినతులపై తీసుకున్న చర్యల గురించి అధికారులే సభా ముఖంగా సమాధానం చెబుతారన్నారు. అన్ని ఫిర్యాదులు మండల స్థాయిలోనే పరిష్కారం కావని, ఎమ్మెల్యే, కలెక్టర్ స్థాయిలో జరగాల్సిన వాటికి తాము బాధ్యత తీసుకుంటామని వెల్లడించారు. అధికారులు న్యాయం వైపు నిలబడి సమస్యను పరిష్కరించాలని, రాజకీయాలను ఎన్నికలకే పరిమితం

(మిగతా 2లో)

## దుర్గాపూజ, దీపావళి సందర్భంగా 6556 ప్రత్యేక రైళ్లు

### పండుగ సీజన్‌లో 771 ప్రత్యేక రైళ్లను ప్రకటించిన దక్షిణ మధ్య రైల్వే

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): భారతీయ రైల్వేలు అక్టోబర్ 6 , 2024 నాటికి దుర్గాపూజ , దీపావళి మరియు ఛత్ పూజల సమయంలో ప్రయాణీకుల సౌకర్యం కోసం ఈ ఏడాది అక్టోబర్ 1 నుండి నవంబర్ 30 వరకు 6556 ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు ప్రకటించినది. ప్రతి సంవత్సరం పండుగల సమయంలో ప్రత్యేక రైళ్లు నడుపుతారు మరియు ఈ సంవత్సరం ప్రయాణీకుల రద్దీకి అనుగుణంగా రైళ్ల సంఖ్యను గణనీయంగా పెంచడమైనది.

దుర్గాపూజ , దీపావళి, ఛత్ పండుగల సందర్భంగా దేశవ్యాప్తంగా లక్షలాది మంది ప్రయాణీకులు రాకపోకలు సాగించడం గమనార్హం. ఈ సంధర్భేగా భారతీయ రైల్వే ప్రయాణీకులకు అనుకూలమైన మరియు సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందించడానికి, ఈ సంవత్సరం మళ్లీ ప్రత్యేక రైళ్లను నడపడానికి సిద్ధం చేసింది. రాబోయే రెండు నెలల్లో, ఈ ప్రత్యేక రైళ్లు ప్రయాణీకులు తమ గమ్యస్థానాలకు సజావుగా చేరుకునేలా ఏర్పాటులు చేస్తాయి. భారతీయ రైల్వేలు గత సంవత్సరం మొత్తం 4429 పండుగ ప్రత్యేక రైళ్లను సమర్థవంతగా నడిపి మిలియన్ల మంది ప్రయాణీకులకు సౌకర్యవంతమైన ప్రయాణ అనుభూతిని కలుగజేసింది.

దక్షిణ మధ్య రైల్వే అదేవిధంగా ఈ పండుగ సీజన్‌లో ప్రయాణీకుల అదనపు రద్దీని సులభతరం చేయడానికి కూడా విస్తృతమైన ఏర్పాట్లు చేసింది. 771 ప్రత్యేక రైళ్లను నడపడానికి ప్రణాళిక చేయబడింది మరియు డిమాండ్‌కు అనుగుణంగా సీజన్‌లో మరిన్ని రిజర్వ్‌డ్ మరియు అన్‌రిజర్వ్‌డ్ ( జనసాధరన్ ) ప్రత్యేక రైళ్లను నడపడానికి ఏర్పాట్లు చేస్తోంది. దక్షిణ మధ్య రైల్వే కాకినాడ, తిరుపతి , విశాఖపట్నం, నాగర్‌సోల్ , మాల్దా టౌన్, గోరఖ్‌పూర్, దానాపూర్ , రక్సౌల్ , నిజాముద్దీన్ , బెర్హంపూర్ మరియు హౌరా మొదలైన ప్రసిద్ధ మార్గాలలో ప్రత్యేక రైళ్లను నడుపుతోంది .

దుర్గాపూజ , దీపావళి మరియు ఛత్ పూజ కోసం దేశం నలుమూలల నుండి పెద్ద సంఖ్యలో ప్రజలు ప్రయాణిస్తారు . ఈ పండుగలు దేశంలోని ప్రజలకు మతపరమైన ప్రాముఖ్యతతో పాటు వారి కుటుంబాలతో తిరిగి కలిసే ముఖ్యమైన అవకాశాన్ని కూడా అందిస్తాయి. పండుగల సీజన్‌లో ప్రయాణీకుల రద్దీ ఎక్కువగా ఉండడంతో చాలా రైళ్లలో తమ టిక్కెట్లు రెండు మూడు నెలల ముందుగానే వెయిటింగ్ లిస్ట్‌లోకి వెళ్లిపోతున్నాయి. భారతీయ రైల్వే దీనిని పరిష్కరించడానికి, ఈ సంవత్సరం పండుగ సీజన్‌లో మరోసారి ప్రత్యేక రైళ్లను నడుపుతోంది.

## చిట్టెంపాడు గ్రామానికి రోడ్డు కేటాయింపుకై ఎంపీ భరత్ ప్రశంస

శృంగవరపుకోట, చిట్టెంపాడు గ్రామానికి రోడ్డు కేటాయించడం కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధి మరియు ప్రజలకు ఇచ్చిన హామీలకు నిలువుటద్దం అని విశాఖపట్నం ఎంపీ శ్రీభరత్ తెలిపారు. శృంగవరపుకోట మండలం పరిధిలో ఉన్న చిట్టెంపాడు గ్రామం గిరిజనులు ఎన్నేళ్లుగా రవాణా సౌకర్యాల కొరతతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎన్నికల సమయంలో, ఎంపీ శ్రీభరత్ మరియు ఎమ్మెల్యే శ్రీమతి లలిత కుమారి గ్రామాన్ని సందర్శించి ప్రజల కష్టాలు స్వయంగా తెలుసుకున్నారు. ఆ సందర్భంలో, విశాఖపట్నం



ఎంపీ శ్రీభరత్ గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు.

(మిగతా 2లో)

## అనంతగిరి మండలంలో టూరిజం మంత్రి దుర్గేష్



అనంతగిరి, (విశాఖ సమాచారమ్): మండలంలో తైడా జంగిల్ బెల్స్,బొర్రా గుహలను సందర్శించిన ఆంధ్రప్రదేశ్ పర్యట శాఖ మంత్రి వర్యులు" గౌరవ "కందుల దుర్గేశ్ అరకు నియోజకవర్గానికి తొలిసారిగా విచ్చేసిన సందర్భంగా ఆయనను తైడా జంగల్ బెల్స్ లో తెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గ ఇన్చార్జి సివేరి.దోన్నుదొర ఘన స్వాగతం పలికారు. అనంతరం మంత్రివర్యులు మొదటగా జంగిల్ బెల్స్ పరిసర ప్రాంతాల్లో ఉన్న కాటేజ్ లను తనిఖీలు చేశారు.రూములన్ని బూత్ బంగ్లాల ఉండడంతో గత వైయస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం పర్యాటక శాఖను పట్టించుకోకపోవడం వల్ల భ్రష్టు పట్టుకుపోయిందని ఆయన అన్నారు.గత తెలుగుదేశం ప్రభుత్వం ఉన్నప్పుడు అన్ని సౌకర్యాలు నిండుగా ఉండేవి మరల కూటమి ప్రభుత్వం వచ్చింది కాబట్టి పూర్వవైభవం తీసుకొస్తామని ఆయన అన్నారు.జంగిల్ బెల్స్ మేనేజర్ పనితీరు బాగో లేకపోవడం వల్ల ఆగ్రహం వ్యక్తం చేశారు.అనంతరం బొర్రా గృహాలు ను సందర్శించారు ఆయన విలేకరులతో మాట్లాడుతూ బోర్ర గృహాలు ముఖ ద్వారం నుండి మొదలుకొని రహదారి ఇరుపక్కల రక్షణ గోడలు గుహలు కు పోయేవరకు మెట్లను,బెంచులను నిర్మించి పర్యటకులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా 30 కోట్ల రూపాయల తో సకల సౌకర్యాలు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం హరిత రిసార్ట్స్ లో భోజనం చేసి తిరుగు ప్రయాణం అయ్యారు.ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు జనసేన పార్టీ అరకు పార్లమెంట్ ఇంచార్జ్ గంగులయ్య, జనసేన పార్టీ ఇంచార్జ్ చిరంజీవి అరకు పార్టీ ప్రెసిడెంట్ శెట్టి బాబురావు, అరకు మహిళ నాయకురాలు కొర్ర. నీరజ, బొర్రా సర్పంచ్ అప్పారావు, జనసేన మండల అధ్యక్షుడు చిట్టం.మురళి అనంతగిరి తెలుగుదేశం పార్టీ మండల నాయకులు భీమన్న దొర, సుబ్బారావు, అంగరయ్య, ఎర్రి బాబు,కాశీపట్నం ఎంపీటీసీ సన్యాసిరావు,రామన్న,నగేష్, పండన్న, చిట్టిబాబు, జానకి మండల యువ నాయకులు పాంగి. బాబి, అనంతగిరి వైస్. సర్పంచ్ అర్జున్, పైడి రాజు, వార్డ్ నెంబర్ అప్పలస్వామి, వెంకటేష్, మహేష్,అప్పన్న,భాస్కర్ రావు,మాజీ సర్పంచ్ ప్రసన్న కుమార్, లీగల్ అడ్వైజర్ ఎస్.రాంబాబు, అరకు మాజీ ఎంపిటిసి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

CII
Confederation of Indian Industry

CII Andhra Pradesh Training Program on
Programmable Logic Controllers (PLCs)
*Low Cost Automation Solutions With PLC, Drives Scada & Industry 4.0*
0900 Hrs: 18 October 2024, Hotel Fairfield by Marriott, Visakhapatnam

CII Andhra Pradesh is pleased to announce a Training Program on **"Programmable Logic Controllers" (PLCs), Low Cost Automation Solutions With PLC, Drives Scada & Industry 4.0** at 0900 hrs on 18th October 2024 at Hotel Fairfield by Marriott, Visakhapatnam.

WHY PLC?
PLCs are essential in modern industrial automation, enabling precise control over machinery and processes. PLC training is crucial for industries and their employees. It is crucial because it enhances operational efficiency, improves safety, enables cost saving, increasing productivity, adaptability and scalability and competitive advantages like skilled work forces and PLC experts can contribute to improvements to industrial process and contribute to industry solutions.

TOPICS TO BE COVERED
- Introduction to Basics of Control Systems,
- Hard Wired Logic Control System
- Advantage of Hard Wired Logic Control System
- Disadvantage of Hard Wired Logic Control System
- Advantage of Dedicated Control System
- Disadvantage of Dedicated Control System
- Programmable Logic Controllers
- Advantage of Programmable Logic Controllers
- PLC Hardware's
- Structure of the PLC
- Combination of Series Circuits
- Combination of Parallel Circuits
- Digital Industrial Sensors
- Details of Digital Input Modules
- Details of Digital Output Modules
- Introduction to PLC Programming Software
- Ladder Diagram
- Statement List
- Structured Programming
- Series & Parallel Programming
- Digital Sensors
- Analog Sensors & Programming
- PLC Troubleshooting
  AC DRIVES
  Industry 4.0



Mr. M Kumaran

WHO SHOULD ATTEND: Project Engineers, Maintenance Engineers, Technicians in Electrical, Electronics, E & I Departments etc

Faculty: Mr. Kumaran Muthusamy is a seasoned professional in industrial automation with over three decades of experience. As the founder of Unique Industrial Automation Pvt. Ltd., he has been instrumental in delivering innovative solutions and mentoring young professionals, earning a reputation for excellence and customer satisfaction.

Registration Fee:
Delegate Fee for CII Member : Rs.4000 + 18% GST Per delegate
Delegate Fee for Non-Member: Rs.5000 + 18% GST Per delegate

Scan the QR Code to Register

For Registration / Sponsorship, please contact :
C V Ramesh Mob : 98666 33372 / cv.ramesh@cii.in

# విశాఖ సమాచారమ్

మంగళవారం 08-10-2024


## అణువణువునా గురువులే

విద్యాభ్యాసం అంటే గురుముఖతా విద్య నేర్చుకోవడమే అని పలువురి అభిప్రాయం. లౌకికమైన విద్యలు వ ృత్తి వ్యాపారాల్లో ఉపకరిస్తాయే గాని చదువుల్లోని మర్మాలను వివరించవు. నిశితంగా పరికిస్తే విద్యాలయాల్లో బోధించని విద్యలు జీవిత పాఠాలను చెప్పకనే చెబుతాయి. ఎందరెందరో గురువులు అణువణువునా దర్శనమిస్తారు. జీవితానికి వాటిని అన్వయించుకొంటే నిజమైన బతుకంటే ఏమిటో అర్థమవుతుంది. మనిషికి సుఖాలు, దు:ఖాలు రమ్మంటే రావు. వద్దంటే మానవు. తట్టుకుని నిలబడాలి. నిరాశతో చతికిలపడకూడదు. తన్నినా, తవ్వినా, ఎన్నోవిధాల హింసించినా భూమి చలించదు. ఓర్పుతో సహిస్తుంది. పర్వతాలను, చెట్లను, భవనాలను మోస్తుంది. మనిషి సుఖజీవనానికి బాసటగా నిలుస్తుంది. పరోపకారార్థమే బతుకని, బాధ్యతలు భరించక తప్పదని చెబుతుంది. క్షమాగుణాన్ని నిలువెల్లా నింపుకొమ్మని బోధిస్తుంది. ఓర్పు, సహనమే ఉన్నత జీవితానికి సోపానాలని వివరిస్తుంది. నిర్మలత్వానికి స్నిగ్ధత్వానికి మాధుర్యానికి పెట్టింది పేరు- జలం. జలం ప్రాణాన్ని నిలబెడుతుంది.

మాలిన్యాన్ని వదిలిస్తుంది. స్నానంతో మనిషిని పవిత్రుణ్ని చేస్తుంది. వర్షంగా కురిసి పరుగెత్తి పంటపొలాల్లో ఎగిరెగిరి దూకుతుంది.

నేలను సస్యశ్యామలం చేసి బంగారు పంటలు పండిస్తుంది. ప్రత్యుపకారాన్ని ఆశించని పదిమందికీ ఉపయోగపడుతుంది. మనిషి జీవితం ఇలా ఉండాలని బోధిస్తుంది. మనిషి తన సత్ప్రవర్తన ద్వారా సాటి మనిషి అభిమానాన్ని పొందగలడు. వారి గుండెల్లో గూడు కట్టుకోగలడు. ఒకరికి సాయంచేస్తే మనకు దైవం సాయపడతాడని మనిషి నమ్మకం.

ఉన్నదానితో నలుగురు బతకాలి. ఇతరులను బతికించాలి. ఇదే మానవత్వానికి అర్థం. నులివెచ్చని కిరణాలతో ఉదయించి లోకం చీకట్లను పొగొట్టి రోజంతా వెలుగును ప్రసాదిస్తాడు ఆదిత్యుడు. లోకమంతా తిరిగి సాయం సంజెకు మాయమవుతాడు. మర్నాడు ఉదయమే మళ్ళీ ప్రత్యక్షం. బద్ధకం లేదు. విసుగు విరామాలు లేవు. ప్రపంచాన్ని బతికించే శ్రామిక చక్రవర్తి. భూమ్మీద జలాన్ని గ్రహించి, దాచి సమయం చూసి మళ్ళీ భూమ్మీదకు వదిలేసే పనిలో నిమగ్నమై ఉంటాడు. ఆహారాన్ని, ఆరోగ్యాన్ని ప్రసాదించే ప్రత్యక్ష దైవం. బాధ్యతను, సమయాన్ని నిరంతరం గుర్తుచేస్తూ వెలుగు ఉండగానే జీవితాలను చక్కదిద్దుకొమ్మని హెచ్చరిస్తాడు.

ఎన్నెన్నో కోరికలు, ఆశలు తీరాలని నిరంతరం తపిస్తాడు మనిషి అనుకున్నవి నెరవేరితే ఆనందం. లేకపోతే విషాదం. వికారం లేని ప్రశాంత జీవితాన్ని అనుభవించమని చెబుతోంది సాగరం. అగాధమైన లోతులు గల తనలో ఎన్నో నదులు వచ్చి కలిసినా ఎప్పుడు పొంగిపోదు. వేసవిలో నదుల రాక తగ్గినా తాను ఎండిపోదు. దేశ కాల భేదం వల్ల విచ్ఛిన్నం కాదు. తన గరేలో ఏమున్నాయో తెలియనివ్వదు. వచ్చి చేరినవాటిని ఉంచుకోదు. తీరానికి చేరుస్తుంది. నర్మగతో నిరాడంబర జీవితాన్ని గడపమని, పరుల సొమ్ముకు పాకులాడవద్దని సందేశాన్ని అందిస్తుంది సాగరం. పడగొట్టినవారిపై పగ పెంచుకోక దారం దారం పోగేసుకొని గూడు కట్టుకొనే సాలీడు, క్రమశిక్షణే మన మార్గాన్ని సుగమం చేస్తుందని చెప్పే చీమలు, పడినా పట్టుదలతో లేచే కెరటం, ఎదగాలని సంకల్పబలంతో భూమిని చీల్చే మొక్క, వేడిని భరిస్తూ నీడనిచ్చే చెట్టు... ఇలా ఎన్నో గురువుల రూపేణా నిత్యం కనిపించి ఎన్నో పాఠాలు చెబుతాయి. మనిషికి మంచిచెడుల భేదాన్ని విప్పిచెప్పే మనసు ప్రధాన గురువు. విద్యల్లో తామే అధికులమని భావించేవారికి అణువణువునా కనిపించే అల్పజీవులు, నోరులేని మూగప్రాణులు, పశుపక్ష్యాదులు, చెట్టుచేమలు గురువులై చెప్పే పాఠాలు బతుకు రీతుల్ని అర్థవంతంగా వివరిస్తాయి.


**ఈస్ట్ కోస్ట్ రైల్వే**

**డివిజనల్ రైల్వే హాస్పిటల్, వాల్తేరు వద్ద హానరరీ విజిటింగ్ స్పెషలిస్టులు (HVS) నియామకము కొరకు ప్రకటన**

ప్రకటన నెం. CMS/WAT/MED/HVS/2024/Waltair తేదీ. 28.09.2024

డివిజనల్ రైల్వే హాస్పిటల్, ఈస్ట్ కోస్ట్ రైల్వే, వాల్తేరు వద్ద దిగువ తెలిపిన అంశాలలో హానరరీ విజిటింగ్ స్పెషలిస్టులను (HVS) నియామకము.

| క్ర. నెం. | స్పెషాలిటీ పేరు | పని గంటలు | నెల ఒక్కింటికి వేతనం | పోస్టుల సంఖ్య |
|---|---|---|---|---|
| 1 | జనరల్ మెడిసిన్ | రోజుకు 4 గంటలు | రూ. 48,000/- | 01 |
| 2 | ఆంకాలజీ సూపర్ స్పెషాలిటీ | వారంనకు 4 రోజులు | రూ. 60,000/- | 01 |

**దరఖాస్తు చేయు విధానం:** హానరరీ విజిటింగ్ స్పెషలిస్టులుగా చేరుటకు ఆసక్తి కలిగిన అభ్యర్థులు నిర్దిష్ట నమూనా ప్రకారం సంబంధిత సర్టిఫికెట్స్ యొక్క ధృవీకృత కాపీలు జతపరచి **చీఫ్ మెడికల్ సూపరింటెండెంట్, డివిజనల్ రైల్వే హాస్పిటల్, ఈస్ట్ కోస్ట్ రైల్వే, వాల్తేరు** వారి చిరునామాకు **20.10.2024**న లేదా ఆలోగా చేరునట్లు దరఖాస్తు చేయాలి. పేపర్లు (సంబంధిత సర్టిఫికెట్స్) పరిశీలన ప్రాతిపదికపై ఎంపిక ఉంటుంది. హానరరీ విజిటింగ్ స్పెషలిస్టులు ఎంపిక సమయంనకు ఫిజికల్‌గా పిలువబడరు.

గమనిక: దరఖాస్తు నమూనా, విద్యార్హతలు/యోగ్యతలు, వయో పరిమితి మరియు ఇతర నియమ, నిబంధనలు కొరకు అభ్యర్థులు దయచేసి చూడండి వెబ్‌సైట్: **www.eastcoastrail.indianrailways.gov.in ⊃ మా గురించి ⊃ డివిజన్ ⊃ వాల్తేరు డివిజన్ ⊃ వాక్ ఇన్ ఇంటర్వ్యూ & నోటిఫికేషన్.**

PR-599/P/24-25 చీఫ్ మెడికల్ సూపరింటెండెంట్, వాల్తేరు


## అనకాపల్లిలో ఘనంగా నాటకోత్సవాలు





అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): పట్టణంలోని ప్రసిద్ధి చెందిన గవరపాలెం శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా నిర్వహిస్తున్న కర్రి రమేష్ మెమోరియల్ రాష్ట్రస్థాయి ఆహ్వానపు నాటకోత్సవాలలో ఆదివారం రాత్రి ప్రదర్శించిన స్వప్నం రాల్చిన అమృతం, మూల్యం నాటికలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. చైతన్య కళాభారతి కరీంనగర్ వారిచే ప్రదర్శించబడిన స్వప్నం రాల్చిన అమృతం నాటిక మూల కథ పిఎస్ నారాయణ నాతకీకరణ రచన పరమాత్ముని శివరాం, దర్శకత్వం రమేష్ మంచాల. ఇందులో పాత్రధారులు కొత్తకొండ సత్యనారాయణ గుడివాడ లహరి జ్యోతి రాణి రమేష్ మంచాల పాత్రోచితంగా నటించి ప్రేక్షక ప్రశంసలు పొందారు. నాటికకు సురభి నాగరాజు నేపథ సంగీతం హైలెట్గా నిలిచింది. అనంతరం ప్రదర్శించబడిన గోవాడ క్రియేషన్స్ హైదరాబాద్ చే ప్రదర్శించబడిన మూల్యం నాటిక ప్రేక్షకుల ను అలరించింది. నేటి సమాజంలో ఆడపిల్లల మీద అడుగడుగున రకరకాల హింసలు విధించబడుతున్నాయి జననంతో మొదలుకుని పెంపకం చదువులు సమాజ వర్తన పెళ్లి ఉద్యోగం స్వేఛోద ృష్టి ద ృక్పథం అన్ని చిన్న చూపే వివక్ష. ఒక తండ్రి కిడ్నీలు పడితే ఒక కిడ్నీని తండ్రికి ఇచ్చేందుకు కూతురు ముందుకు వస్తుంది. అందుకు ఆసుపత్రి నిబంధనలు ప్రకారం భర్త సంతకం కావలసి ఉంటుంది. ఆపరేషన్కు ఆమె భర్త అంగీకరించరు. తన అవయవాలపై తన తల్లిదండ్రులకు లేని అధికారం భర్తకు ఎలా ఉంటుందని ఆమె న్యాయస్థానానికి వెళుతుంది తన కిడ్నీని తన తండ్రికి అమర్చి ప్రాణాలు కాపాడాల్సిందిగా ఆమె న్యాయమూర్తిని కోరుతుంది.. ఈ విషయంలో సఫలీకృతం అవుతుంది. ఇందులో పాత్రధారులు అందరూ పరిణితి చెందిన నటనతో ఆహుతులను ఆకట్టుకున్నారు.

## భక్తులను అలరించిన భారతి హరికథ గానం



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): స్థానిక గవరపాలెం నిదానదొడ్డి లో వేంచేసియున్న శ్రీ కామాక్షి దేవి దసరా నవరాత్రి మహోత్సవాలు సోమవారం అమ్మవారి శ్రీ అన్నపూర్ణ దేవిగా అవతారంలో అమ్మవారి భక్తులకు దర్శనమిచ్చారు, మండపంలో కుంకుమ పూజలు నిర్వహించారు. స్వర్ణ హస్త కంకణ సన్మాన గ్రహీత ఎస్ భారతి భాగవతారిణి చే శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి వారి జీవిత చరిత్ర హరికథ భక్తులు ఎంతగానో ఆకట్టుకుంది.ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్ కోటిపల్లి శ్రీను,ఉత్సవ కమిటీ ఉపాధ్యక్షులు శొంఠ్యాణసతీష్, కోశాధికారి ధవలేశ్వరం లక్ష్మణరావు, పట్టణ విశ్వబ్రాహ్మణసంఘం అధ్యక్షులు కోటిపల్లి జేజి బాబు, ప్రధాన కార్యదర్శి కొమ్మోజు గోవిందరాజు, కోశాధికారి పొన్నాడ నరసింహాచారి, కన్వీనర్ పండూరు సత్యనారాయణ,ఉత్సవ కమిటీ కన్వీనర్లు, ఉత్సవ కమిటీ సభ్యులు రీస్ అప్పలాచారి, పెదపాటి శ్రీను, శొంఠ్యాణమల్లిబాబు, పొన్నాడ లక్ష్మణ్, పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లలిత త్రిపుర సుందరిగా దర్శనమిచ్చిన కనక దుర్గమ్మ



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): స్థానిక గవరపాలెం శతకం పట్టు లో కొలువైన శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయ ఆధ్వర్యంలో దేవీ నవరాత్రి మహోత్సవంలో భాగంగ సోమవారం శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవిగా అమ్మవారికి అలంకరణ చేసినవారు ఉదయగిరి చంద్రశేఖర్, ఆలయ ప్రధాన అర్చకులు భోగా పురుపు వెంకటరమణ (బాబు) ఆధ్వర్యంలో అమ్మవారికి నిత్య పూజ్యులు అభిషేక జరుగుతాయి, రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ & పీలా గోవింద సత్యనారాయణ ఆర్థిక సహకారంతో మాల ధారణ చేసిన భవానీ భక్తులకు నవరాత్రి పది రోజులు అన్న సమారాధన ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో ఆలయ శాశ్వత చైర్మన్, ఆలయ నిర్వాహకులు కాండ్రేగుల నాయుడు, ఆలయ వ్యవస్థాపకులు పివి రమణ, ఉత్సవ కమిటీ చైర్మన్ భీమర శెట్టి వరాహ నూకరాజు, ఉత్సవ కమిటీ సభ్యులు, ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు,శ్రీ గౌరీ పరమేశ్వరి కమిటీ, శ్రీ గౌరీ పరమేశ్వరి ప్రజా టెంట్ హౌస్, శ్రీ మరిడమాంబ ఉత్సవ కమిటీ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ నూకంబిక ఆలయంలో ఘనంగా రుద్రాభిషేకం



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ఉత్తరాంధ్ర ప్రజల ఇలవేల్పు అనకాపల్లి శ్రీ నూకాంబిక అమ్మవారి దసరా శరన్నవరాత్రి మహోత్సవాలు భాగంగా సోమవారం రుద్రాభిషేకం ఘనంగా నిర్వహించారు.

ఉచిత భోజనం విరాళ దాతలు పిళ్లా సూర్య జగన్నాథరావు విజయలక్ష్మి,కర్రీ అప్పారావు లలిత శివజ్యోతి, ఏ సుధీర్ హేమలత దంపతులు సహకారంతో భక్తులకు అన్న సమారాదాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్, ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎన్ సుజాత,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## రతన్ టాటా కు అస్వస్థత.. పరిస్థితి విషమం



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ప్రముఖ వ్యాపారవేత్త రతన్ టాటా (86) అస్వస్థతకు గురయ్యారు. పరిస్థితి విషమంగా ఉండటంతో వెంటనే ఆయన ను ముంబైలోని బ్రీచ్ కాండీ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయనకు ఐసీయూలో చికిత్స కొనసాగుతోంది.

## గుడివాడ హోమియో కళాశాలలో ఆయుష్ మంత్రిత్వశాఖ విజయోత్సవాలు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ప్రాంతీయ హోమియోపతి పరిశోధనా సంస్థ, గుడివాడ గత 100 రోజులలో ఆయుష్ మంత్రిత్వ శాఖ సాధించిన విజయాలను ఆనందంతో సగర్వంగా ప్రకటిస్తుంది.

ఈ సందర్భంగా, భారతదేశంలో మరియు ప్రపంచవ్యాప్తంగా ఆయుష్ వ్యవస్థలను ప్రోత్సహించడంలో మరియు ప్రచారం చేయడంలో గౌరవనీయులైన ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ జీకి మా హ ృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. ఆయుష్ వ్యవస్థల వ ృద్ధికి విపరీతమైన మద్దతునిచ్చినందుకు గౌరవనీయులైన కేంద్ర మంత్రి (స్వతంత్ర బాధ్యత), ఆయుష్ మంత్రిత్వ శాఖ, శ్రీ ప్రతాప్ రావు జాదవ్ జీకి కూడా మేము మా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము,

సెంట్రల్ కౌన్సిల్ ఫర్ రీసెర్చ్ ఇన్ హోమియోపతి మరియు భారత ప్రభుత్వ ఆయుష్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని ప్రాంతీయ హోమియోపతి పరిశోధనా సంస్థ, గుడివాడ హోమియోపతిక్ హెల్త్ కేర్ మరియు పరిశోధనలో కొత్త మైలురాళ్లను సాధిస్తూనే ఉంది. గత 100 రోజులలో, ప్రాంతీయ హోమియోపతి పరిశోధనా సంస్థ హోమియోపతి మందులను అభివ ృద్ధి చేయడంలో, రోగుల సంరక్షణను మెరుగుపరచడంలో మరియు గుడివాడ మరియు పరిసర ప్రాంతాలలో ప్రజారోగ్య కార్యక్రమాలకు గణనీయమైన సహకారం అందించడంలో కీలక పాత్ర పోషించింది.

రోగి కేంద్రీకృత సంస్థ అయినందున, ప్రాంతీయ హోమియోపతి పరిశోధనా సంస్థ అనేక క్లినికల్ ప్రాజెక్టను ప్రారంభించింది, వీటిలో సింపుల్ మయోపియా, వృద్ధులలో మల్టీ మోర్బిడిటీ మరియు ప్రారంభించాల్సిన ప్రాజెక్టు టైప్ 2 డయాబెటిస్ మెల్లిటస్ మరియు ఆస్టియో ఆర్థరైటిస్ చికిత్సలో హోమియోపతికి జోడించబడతాయి. ఈ ప్రాజెక్టు కాకుండా, డ్రగ్ ప్రూవింగ్ (కొత్త హోమియోపతిక్ డ్రగ్స్), 10 ఔషధాల క్లినికల్ వెరిఫికేషన్లో కూడా ప్రాంతీయ హోమియోపతి పరిశోధనా సంస్థ, గుడివాడకి ముఖ్యమైన పాత్ర ఉంది. ఇంకా, క్రానిక్ కిడ్నీ డిసీజ్, కోలిలిథియాసిస్, స్ట్రెస్ ఇన్ కాంటినెన్స్ ఆఫ్ యూరిన్, సోరియాసిస్, వెరికోస్ వెయిన్స్ మరియు పిసిఒడిపై 6 ప్రతిపాదిత ప్రాజెక్టులు ఉన్నాయి.

అదనంగా, ప్రాంతీయ హోమియోపతి పరిశోధనా సంస్థ, గుడివాడ అన్ని పని దినాలలో సాధారణ ఓపిడిఓ అందిస్తుంది, రోగి సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని సరసమైన ప్రభుత్వ ధరలకు సంప్రదింపులు, మందులు మరియు ల్యాబ్ పరిశోధనలను అందిస్తోంది. ప్రత్యేక నిబంధనలు దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న రోగులకు ఉచిత సేవలను అందిస్తాయి, అయితే సీనియర్ సిటిజన్లు ఛార్జీలపై 50% తగ్గింపును పొందుతారు. ఆన్లైన్ AHMIS పోర్టల్లో పేషెంట్ రిజిస్ట్రేషన్లు మరియు సంప్రదింపులు పూర్తయ్యాయి మరియు అప్డేట్ చేయబడతాయి.

ప్రాంతీయ హోమియోపతి పరిశోధనా సంస్థ, గుడివాడ డెర్మటాలజీ, ఆప్తాల్మాలజీ, రుమటాలజీ, మదర్ & చైల్డ్ మరియు ఈఎన్టీ క్లినిక్ల వంటి ప్రత్యేక ఓపిడిలను కూడా కలిగి ఉంది.

ప్రాంతీయ హోమియోపతి పరిశోధనా సంస్థ, గుడివాడ బుధ మరియు శనివారాల్లో ఈ-సంజీవని ఆన్లైన్ ఓపిడిలో పాల్గొంటుంది, ఇక్కడ రోగులు టెలి-సంప్రదింపులు తీసుకోవచ్చు.

ప్రాంతీయ హోమియోపతి పరిశోధనా సంస్థ, గుడివాడ నాణ్యత అప్ గ్రేడేషన్ కోసం NABH మరియు NABL అక్రిడిటేషను పొందే ప్రక్రియలో ఉంది.

ఆర్ఆర్ఆహెచ్ కమ్యూనిటీ ఔటిచ్ ప్రోగ్రామ్లు అదుతేమైన విజయాన్ని సాధించాయి, ముఖ్యంగా పోషణ్ మాహ్ కార్యక్రమం, రక్తహీనతపై అవగాహన మరియు పోషకాహార విద్యను అందించడం, పాఠశాలకు వెళ్లే పిల్లలలో రుతుక్రమ ఆరోగ్య కార్యక్రమం, స్వఛతా హి సేవ వంటి ప్రజారోగ్య అవగాహన కార్యక్రమాలలో ప్రజలపై గొప్ప ప్రభావం చూపింది. ప్రాంతీయ హోమియోపతి పరిశోధనా సంస్థ, గుడివాడ చేతుల పరిశుభ్రత పద్ధతులు, శుభ్రత వంటి శిక్షణా కార్యక్రమాలను రోగులకు అవగాహన కల్పించింది.

ప్రాంతీయ హోమియోపతి పరిశోధనా సంస్థ, గుడివాడ యొక్క విజయాలతో పాటు, సెంట్రల్ కౌన్సిల్ ఫర్ రీసెర్చ్ ఇన్ హోమియోపతి హోమియోపతి పరిశోధనలో అదుతేమైన పురోగతిని సాధించింది. గత 100 రోజులలో, సెంట్రల్ కౌన్సిల్ ఫర్ రీసెర్చ్ ఇన్ హోమియోపతి క్లినికల్, ఫండమెంటల్ మరియు డ్రగ్. స్టాండర్డైజేషన్ ప్రాంతాలలో 45 కొత్త పరిశోధన అధ్యయనాలను ప్రారంభించింది, హోమియోపతి పరిశోధనలో భారతదేశ నాయకత్వాన్ని మరింతగా స్థాపించింది. యుకెలోని రాయల్ లండన్ హాస్పిటల్ ఆఫ్ ఇంటిగ్రేటెడ్ మెడిసిన్ వంటి అంతర్జాతీయ సంస్థలతో ఒప్పందాలు వంటివి ముఖ్యమైన విజయాలు, సెంట్రల్ కౌన్సిల్ ఫర్ రీసెర్చ్ ఇన్ హోమియోపతి యొక్క సాంకేతిక పురోగతులు 20 ఇన్స్టిట్యూట్లలో ఆయుష్ హాస్పిటల్ మేనేజ్మెంట్ ఇనార్మేషన్ సిస్టమ్ని అమలు చేయడం, గత 100 రోజుల్లో 150,000 మంది రోగులను నమోదు చేయడం. ప్రపంచవ్యాప్తంగా 16,000 మంది పాల్గొనేవారికి చేరువైన 49 వెన్నాను నిర్వహించడం ద్వారా కౌన్సిల్ పబ్లిక్ ఔట్రీచ్లో కూడా అత్యుత్తమ ప్రతిభ కనబరిచింది, హోమియోపతిక్ విజ్ఞానం సుదూర ప్రాంతాలకు వ్యాపించేలా చూసింది.

ఆయుష్ మంత్రిత్వ శాఖ భారతదేశం అంతటా సాంప్రదాయ వైద్య విధానాలలో విప్లవాత్మక మార్పులను కొనసాగిస్తోంది. వియత్నాంతో ఔషధ మొక్కలపై మరియు మలేషియాతో ఆయుర్వేదంపై అంతర్జాతీయ అవగాహన ఒప్పందాలపై సంతకం చేయడం దాని ప్రధాన విజయాలలో ఒకటి, ఇది భారతీయ సాంప్రదాయ ఔషధ వ్యవస్థలకు ప్రపంచ గుర్తింపును పెంపొందించే లక్ష్యంతో ఉంది. ఆయుష్మాన్ భారత్- ప్రధాన్ మంత్రి జన్ ఆరోగ్య యోజన క్రింద 170 ఆయుష్ ప్యాకేజీలను చేర్చడం ద్వారా మంత్రిత్వ శాఖ ఆయున్న జాతీయ ఆరోగ్య సంరక్షణ ఫ్రేమ్ వర్క్ లో విలీనం చేసింది.

ఆరోగ్య మరియు నివారణ సంరక్షణ కార్యక్రమాలలో భాగంగా, మంత్రిత్వ శాఖ "ఫిట్ ఇండియా" ఉద్యమంలో భాగంగా కమ్యూనిటీలలో యోగాను ప్రోత్సహిస్తూ "హర్ ఘర్ ఆయుర్యగ్" వంటి జాతీయ ప్రచారాలను ప్రారంభించింది. అదనంగా, "భారత్ కా ప్రక ృతి పరిరక్షణ" చొరవ భారతదేశ సహజ వారసత్వాన్ని ఆరోగ్యం మరియు వెలెన్తో కలుపుతుంది. వ ృద్ధ జనాభా కోసం 14,692 ఆయుష్ ఆరోగ్య శిబిరాలను నిర్వహించడం ద్వారా మంత్రిత్వ శాఖ తన లక్ష్యాన్ని అధిగమించింది, ఇది 10,000 శిబిరాల ప్రారంభ లక్ష్యాన్ని గణనీయంగా అధిగమించింది.

మరింత సమాచారం కోసం, దయచేసి సంప్రదించండి:

1. డా. కిషన్ బానోత్, ఆఫీసర్ ఇంచార్జి ప్రాంతీయ హోమియోపతి పరిశోధనా సంస్థ (ప్రాంతీయ హోమియోపతి పరిశోధనా సంస్థ, గుడివాడ), గుడివాడ 08674- 244484
2. సెంట్రల్ కౌన్సిల్ ఫర్ రీసెర్చ్ ఇన్ హోమియోపతి, న్యూఢిల్లీ ఆయుష్ మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం.

## జిల్లా ఎస్పీ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 33 ఫిర్యాదులు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జిల్లా పోలీసు కార్యలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన 33 ఫిర్యాదులలో ఆస్తి తగాదాలు, కుటుంబ కలహాలు మరియు చీటింగ్ తదితర ఫిర్యాదులు అందాయి. ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ గారు మరియు అదనపు ఎస్పీలు నేరుగా ఫిర్యదుదారుల నుండి అర్జీలను స్వీకరించి, ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని, వారి సమస్యలను క్షుణ?ంగా పరిశీలించారు.

ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎం.దీపిక హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు ఎం.దేవ ప్రసాద్, ఎల్.మోహన్ రావు లు పాల్గొన్నారు.

## యోగాతో లక్ష్య సాధన : జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్



**పాడేరు, (విశాఖ సమాచారమ్):** జిల్లాలోని గిరిజన విద్యార్థులు శక్తివంతులు, చురుకైన వారని, వారికి క్రీడా సంబంధిత అంశాలలో ఆశక్తి ఎక్కువగా ఉందని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం కలక్టరేట్ మినీ కానారెన్స్ హాలులో గిరిజన సంక్షేమ శాఖ, యోగా మాస్టర్ ట్రైనీలతో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, యోగ సాధనతో విద్యార్థులు వారి వారి లక్ష్యాలను సాధించే విధంగా తీర్చి దిద్దాలని సూచించారు. విద్యార్థులలో అంతర్లీనంగా ఉన్న శక్తిని బయటకి తీయాలని, వారిలో ఆశక్తిని గుర్తించి అందుకు అనుగుణంగా వారికి తర్ఫీదు ఇవ్వడం ద్వారా వారిని క్రమశిక్షణ గల మంచి పౌరులుగా తీర్చవచ్చని అభిప్రాయపడ్డ కలెక్టర్ యోగ సాధనను పైలట్ ప్రాజెక్ట్ గా పాడేరు, హుకుంపేట, జి.మాడుగుల మండలాలలో గల అన్ని పాటశాలలలో అమలు చేయాలని సూచించారు. యోగ సాధనకు ఎటువంటి పరికరాలు, భారీ స్థలం, అవసరం లేదని, ఖర్చు కూడా కానేరాదని, ఒక దుప్పటి లాంటి వస్త్రం సరిపోతుందని తెలిపారు. యోగ సాధనతో పాటు సూర్య నమస్కారాలు నేర్పించాలని, తద్వారా విద్యార్థులు మానసికంగా, శారీరకంగా బలోపేతం కావడమే కాకుండా వ్యక్తిత్వ వికాసం పెంపొందించుకుంటారని కలెక్టర్ వివరించారు. యోగాలో భాగంగా వారికి సూర్తిదాయక కథనాలు అందించాలన్నారు. యోగ సాధనతో 40 రోజులల్లోనే విద్యార్థులలో మార్పులు చూడగలమని చెప్పారు. 40 రోజుల తరువాత సర్వే నిర్వహించి దాని ప్రయోజనాలను గుర్తించి మిగిలిన అన్ని మండలాలలో ప్రవేశ పెట్టడానికి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేసారు. మాస్టర్ ట్రైనీలు విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుని స్వంత కార్యక్రమంలా భావించి యోగ సాధన, సూర్య నమస్కారాలు నేర్పించాలని హితవు పలికారు.

ఈ సమావేశంలో గిరిజన సంక్షేమ శాఖ ఇంచార్జ్ ఉప సంచాలకులు ఎల్. రజని, పలువురు పిఇటి లు, యోగ మాస్టర్ ట్రైనీలు, తదితరులు పాల్గొన్నారు.

## అలరించిన లవకుశ నృత్య ప్రదర్శన



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** దసరా నవరాత్రులు సందర్భంగా అనకాపల్లిలో వెలిసిన శ్రీ కన్యకా పరమేశ్వరీ అమ్మవారి దేవస్థానం లో సిరి స్పందన నృత్యాలయంకు చెందిన యషిక లాస్యశ్రీ లవకుశులు న ృత్య ప్రదర్శన భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ సందర్భంగా లవకుశ పాత్రధారులైన చిన్నారులను ఆలయ కమిటీ అభినందించింది.



## శ్రీ రాజేశ్వరి దేవిగా భక్తులకు దర్శనం ఇచ్చిన శ్రీ కన్యకా పరమేశ్వరి

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** పట్టణంలో ప్రసిద్ధి చెందిన శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం ఆధ్వర్యంలో అమ్మవారి ప్రతిష' శతజయంతి ఉత్సవాలు శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి శరన్నవరాత్రి మహోత్సవం భాగంగా సోమవారం అమ్మవారు శ్రీ రాజరాజేశ్వరి దేవిగా అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు, ఉదయం బేడసేవ శ్రీ చక్ర అభిషేకాలు నక్షత్ర హారతి గోపూజ నిర్వహించారు, చిన్నారుల లవకుశలో న ృత్యాలు ప్రదర్శన భక్తులు ఆకట్టుకుంది.

ఈ కార్యక్రమంలో. ప్రతిష్ట శత జయంతి ఉత్సవములచైర్మన్ కోరుకొండ బుచ్చిరాజు, కో చైర్మన్ డాక్టర్ గ్రంధి శేఫు కుమార్, ఆలయ అధ్యక్షులు బిళ్ళపాటి క ృష? కుమార్, కార్యదర్శి కొరుపోలు జగదీశ్వరరావు, కోశాధికారి శ్రీధరాల సోమరాజు. ఉత్సవ కమిటీ చైర్మన్ వుప్పల శ్రీనివాసరావు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఫిర్యాదులు స్వీకరిస్తున్న జోన్ 2 కమిషనర్ పి.సింహాచలాం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ప్రతి సోమవారం జరిగే స్పందన కార్యక్రమంలో పలువురు అర్జీదారులు ఫిర్యాదులు స్వీకరిస్తూ వారికి తగువేగావతంగా న్యాయం జరిగేటట్లు ఇచ్చిన ఫిర్యాదు లను ఏఏ విభాగానికి సంబంధించిన ఆయా విభాగాలకు సంబంధించిన అధికారులకు అంద జేస్తూ వారికి న్యాయముజరిగేలా చూస్తా నని జోనల్ కమిషనర్ హామీ ఇచ్చారు ఈ యొక్క కార్యక్రమంలో రెవెన్యూ మరియు ఇంజనీరింగ్ పబ్లిక్ హెల్త్ టౌన్ ప్లానింగ్ అన్ని విభాగాలకు సంబంధించిన అధికారులు పాల్గొన్నారు.

## 100 రోజుల్లో ఆయుష్ మంత్రిత్వ శాఖ సాధించిన విజయాలు



**విజయవాడ, (పీఐబీ):** ఆయుష్ మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు, RARI, విజయవాడ ఎలక్ట్రానిక్ మరియు మీడియాను 07.10.2024న ఆహ్వానించడం ద్వారా ప్రెస్ కానారెన్స్ నిర్వహించింది.

RARI, ఇన్‌చార్జి అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్. బి. వెంకటేశ్వర్లు మరియు డా.ఎన్ ఆర్ ఎస్ ఆయుర్వేద కళాశాల, ప్రిన్సిపాల్, డా. పి సాయి సుధాకర్ గారు ఈ మీడియా సమావేశంలో ఆయుష్ మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం ద్వారా 100 రోజుల్లో జరిగిన ప్రగతిని గూర్చి వివరించారు.

ఈ కార్యక్రమంలో విజయవాడలోని RARI సిబ్బందితో పాటు ఆయుష్ శాఖకు చెందిన సీనియర్ అధికారులు కూడా పాల్గొన్నారు.

జాతీయ స్థాయిలో ఆయుష్ మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం యొక్క క్రింది ప్రగతి, విజయాలు సంక్షిప్తంగా వివరించబడ్డాయి.

ఆయుష్ మంత్రిత్వ శాఖ 9 నవంబర్ 2014న మన ప్రాచీన వైద్య విధానాల గురించిన అపారమైన జ్ఞానాన్ని పునరుజ్జీవింపజేయడం మరియు ఆరోగ్య సంరక్షణ ఆయుష్ వ్యవస్థల యొక్క సరైన అభివ ృద్ధి మరియు ప్రచారాన్ని నిర్ధారించే లక్ష్యంతో ఏర్పడింది. ఆయుష్ మంత్రిత్వ శాఖలో ఆయుర్వేదం, యోగా & నేచురోపతి, యునాని , సిద్ధ, హెూమియోపతి మరియు సోవా రిగ్పా చికిత్సా విధానాలు అంతర్గత భాగాలు.

1. ప్రపంచ ఆరోగ్య సంస్థతో ఒప్పందం : జెనీవాలోని WHO ప్రధాన కార్యాలయంలో జూలై 31, 2024న ఆయుష్ మంత్రిత్వ శాఖ మరియు WHO ఒక ఒప్పందంపై సంతకం చేశాయి. ఈ ఒప్పందం అంతర్జాతీయ ఆరోగ్య సంస్థలతో కలిసి పనిచేయడానికి మరియు ప్రపంచ ఆరోగ్య సంరక్షణ వ్యవస్థలో ఆయుష్ వ్యవస్థల ఏకీకరణను మెరుగుపరచడానికి భారతదేశం యొక్క అంకితభావాన్ని తెలియజేస్తుంది. ఈ సహకారం బలమైన పునాదితో నిర్ధారణతో కూడిన సాంప్రదాయ ఔషధాలని అందించడానికి ప్రయత్నిస్తుంది.

2. ఔషధ మొక్కలపై వియత్నాంతో అవగాహన ఒప్పందం : భారతదేశం మరియు వియత్నాం ఆగస్టు 1, 2024న ఔషధ మొక్కలలో సహకారంపై కేంద్రీక ృతమై ఒక అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకున్నాయి. గౌరవనీయులైన ప్రధాన మంత్రి నరేంద్ర మోడి సమక్షంలో ఈ ఒప్పందం జరిగింది. ప్రపంచవ్యాప్తంగా సాంప్రదాయ వైద్య విధానాలను అభివ ృద్ధి చేయడంలో ఇది ఒక ప్రధాన అడుగు. ఈ ప్రాంతంలో సమాచారం, వనరులు మరియు పరిశోధనల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడానికి, వియత్నాం యొక్క సాంప్రదాయ ఔషధ మరియు భారతదేశ జాతీయ ఔషధ మొక్కల బోర్డు సన్నిహితంగా సహకరిస్తాయి.

3. ఆయుర్వేదంపై మలేషియాతో ల్యాండ్‌మార్క్ అవగాహన ఒప్పందం : భారతదేశం మరియు మలేషియా ఆయుర్వేదంపై ఒప్పందంపై సంతకం చేయడం ద్వారా సాంప్రదాయ వైద్యాన్ని అభివ ృద్ధి చేయడంలో గణనీయమైన అడుగు వేశాయి. ఈ భాగస్వామ్యం పరిశోధనని, జ్ఞాన మార్పిడి మరియు ఆయుర్వేద చికిత్స నియమాల అభివృద్ధిని ప్రోత్సహిస్తుంది. ఇది భారతదేశం మరియు మలేషియా ద్వైపాక్షిక సంబంధాల అభివృద్ధిలో కొత్త అధ్యాయాన్ని తెరుస్తుంది. యూనివర్సిటీలో ఆయుర్వేద పీఠం ప్రారంభించబడింది టుంకు అబ్దుల్ రెహమాన్ ఆయుర్వేదం మరియు విశ్వవిద్యాలయాలలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టీచింగ్ & రీసెర్చ్ మధ్య ఎంఓయూ ఫలితంగా తుంకు అబ్దుల్ రెహమాన్ ఏర్పడింది.

4. "వన్ హెర్బ్, వన్ స్టాండర్డ్" ఇనిషియేటివ్‌ను ప్రచారం చేయడం: ఆగస్ట్ 6, 2024న, ఫార్మాకోపియయా కమిషన్ ఫర్ ఇండియన్ మెడిసిన్ & హెూమియోపతి మరియు ఇండియన్ ఫార్మకోపోయియా కమిషన్ అమలు చేయడానికి చారిత్రాత్మక అవగాహన ఒప్పందంపై సంతకం చేశాయి. సెక్టార్‌లో ఔషధాల నాణ్యతను మెరుగుపరిచే ఒక పెద్ద లక్ష్యంతో వన్ హెర్బ్, వన్ స్టాండర్డ్" చొరవలో. మూలికా ఔషధాలను ప్రామాణీకరించడం ద్వారా, ఈ చొరవ భారతదేశం అంతటా ఫార్మాస్యూటికల్స్ యొక్క సమర్థత మరియు భద్రతను పెంచడానికి ప్రయత్నిస్తుంది. ప్రపంచ ఆరోగ్య ప్రమాణాలకు అనుగుణంగా ఉండటం మరియు సాంప్రదాయ ఔషధాలపై విశ్వాసాన్ని పెంపొందించడం ఈ చర్య యొక్క కీలకమైన లక్ష్యాలు.

5. ఆయుష్ ఔషధాల కోసం ప్రత్యేక వైద్య దుకాణాలు : ఆయుష్ ఔషధాలను సులభంగా యాక్సెస్ చేయడానికి హామీ ఇవ్వడానికి , శ్రీ ప్రతాప్రావు జాదవ్ గారు మాననీయ మంత్రి, ఆయుష్ మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం వారు ఆగస్టు 26, 2024న ప్రతి తహసీల్ స్థాయిలో ప్రత్యేక మెడికల్ స్టోర్‌లను తెరవాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు ప్రకటించారు. ఈ దుకాణాల ద్వారా వివిధ రకాల మూలికా మరియు సాంప్రదాయ ఔషధాల లభ్యత సాధ్యమవుతుంది, పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాలలో ప్రజారోగ్య సంరక్షణను మెరుగుపరుస్తుంది.

6. ఆయుష్మాన్ యొక్క NABH మూల్యాంకనం ఆరోగ్యం మందిర్ ( ఆయుష్ ) : నేషనల్ అక్రిడిటేషన్ బోర్డ్ ఫర్ హాస్పిటల్స్ అండ్ హెల్త్‌కేర్ ప్రొవైడర్స్ నుండి అందుకున్న నివేదిక ప్రకారం, 1489 ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాల యొక్క మూల్యాంకనం పూర్తయింది మరియు వీటిలో 1005 AAM (ఆయుష్) ఆయుష్ ఎంట్రీ లెవల్ సర్టిఫికేషన్ కోసం ధృవీకరించబడ్డాయి . జాతీయ ఆయుష్ మిషన్ కింద నాణ్యమైన ఆరోగ్య సంరక్షణ సేవలను అందించడంలో ఈ చొరవ ఒక ముఖ్యమైన దశ.

**ప్రధాన ప్రచారాలు మరియు కార్యక్రమాలు:**

7. " హర్ ఘర్ ఆయుర్యోగ్ "ఆరోగ్యకరమైన భారతదేశం కోసం ప్రచారం: ది " హర్ ఘర్ కమ్యూనిటీలలో ఆయుర్వేదం మరియు యోగాను పెంచే లక్ష్యంతో మంత్రిత్వ శాఖ ద్వారా ఆయుర్ యోగి "ప్రారంభించబడింది. ఫిట్ ఇండియా స్కూల్ సర్టిఫికేషన్‌లో యోగాను చేర్చడం ముఖ్యాంశాలలో ఒకటి. "భారత్ కా ప్రక ృతి పరిరక్షన్ " అభియాన్ చొరవ యొక్క ప్రధాన భాగం మరియు దేశవ్యాప్తంగా వాటాదారులను చేర్చడానికి విస్త ృత రోడ్‌మ్యాప్ తయారు చేయబడింది.

8. వృద్ధుల కోసం ఆయుష్ చికిత్సా క్యాంపులు : 100 రోజుల వ్యవధిలో వృద్ధుల కోసం 10,000 శిబిరాలు నిర్వహించేందుకు ఆయుష్ మంత్రిత్వ శాఖ నిర?యించింది. లక్ష్యాన్ని అధిగమించి, వృద్ధుల ఆరోగ్య సంరక్షణ అవసరాలను తీర్చడానికి దేశవ్యాప్తంగా 14,692 ఆయుష్ శిబిరాలు నిర్వహించబడ్డాయి. ఈ శిబిరాల్లో ఆయుర్వేదం, యోగా, యునాని , సిద్ధ మరియు హెూమియోపతిని ఉపయోగించి సంపూర్ణ ఆరోగ్యంపై ఉచిత వైద్య పరీక్షలు, చికిత్సలు మరియు మార్గదర్శకాలు అందించబడ్డాయి.

9. ఆయుష్‌లోని సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్ : IISc బెంగళూరు, IIT ఢిల్లీ, TMC ముంబై మరియు JNU న్యూఢిల్లీ వంటి ప్రతిష్టాత్మక సంస్థల భాగస్వామ్యంతో , ఆరు కొత్త సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లు స్థాపించబడ్డాయి. ?52.47 కోట్ల నిధులను మంజూరు చేసిన ఈ కేంద్రాలు అత్యాధునిక సాంప్రదాయ ఔషధ పరిశోధన, బోధన మరియు ఆరోగ్య సంరక్షణ ఆవిష్కరణలపై ద ృష్టి సారిస్తాయి.

10. AB-PMJAYలో ఆయుష్ ప్యాకేజీలను చేర్చడం : ఆయుష్మాన్ భారత్ - ప్రధాన మంత్రి జన్ ఆరోగ్య కింద ఆయుర్వేద ప్యాకేజీలను చేర్చడానికి మంత్రిత్వ శాఖ సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేసింది. ప్రధాన జన ఆరోగ్య సంరక్షణ యోజనలో ఆయుష్ చికిత్సను చేర్చడానికి . ప్రోగ్రామ్ కింద ఖర్చులను ఖరారు చేయడానికి మరియు ఆయుష్ చికిత్సల స్థోమతకు హామీ ఇవ్వడానికి , వ్యూహాత్మక కమిటీని ఏర్పాటు చేశారు.

11. ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆయుర్వేద , న్యూ ఢిల్లీ యొక్క దశ II : AIIA దశ II ఆయుర్వేద పరిశోధన మరియు చికిత్స కోసం ఒక అధునాతన కేంద్రం. 194 పడకల ఆసుపత్రి, ఆయుర్వేద స్పోర్ట్స్ మెడిసిన్ కాంప్లెక్స్ మరియు పంచకర్మ చికిత్స గదులు ఈ దశలో చేర్చబడిన సౌకర్యాలలో ఉన్నాయి . మొత్తం ?289.05 కోట్ల వ్యయంతో , ప్రాజెక్ట్ ఆయుర్వేద పరిశోధన మరియు శిక్షణ సామర్థ్యాలను బాగా మెరుగుపరుస్తుంది.

12. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆయుర్వేద, పంచకుల , హర్యానా: ?294.91 కోట్ల పెట్టుబడితో హర్యానాలోని పంచకులలో నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆయుర్వేదం రాబోతోంది . ఈ సంస్థ 250 పడకల ఆసుపత్రి మరియు ఆయుర్వేదంలో అండర్ గ్రాడ్యుయేట్, పోస్ట్ గ్రాడ్యుయేట్ మరియు డాక్టరేట్ ప్రోగ్రామ్‌లతో అగ్రశ్రేణి బోధన మరియు పరిశోధనా సౌకర్యంగా పని చేస్తుంది.

13. యోగా మరియు నేచురోపతిపై మూడు సెంట్రల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌లు : ఒడిశా, ఛత్తీస్‌గఢ్ మరియు ఆంధ్రప్రదేశ్‌లో యోగా మరియు నేచురోపతి కోసం మూడు సెంట్రల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌లను స్థాపించడానికి ప్రాథమిక ప్రక్రియ పూర్తయింది.

స్వఛతే ప్రచారం:

స్వచ్ఛతా హి సేవా 2024 ప్రచారం, ఇది పరిశుభ్రత డ్రైవ్‌లు మరియు పౌరుల భాగస్వామ్యంపై ద ృష్టి సారించింది మరియు SBM- గ్రామీణ్ మరియు SBM-అర్బన్‌లచే సహ-ఆర్గనైజ్ చేయబడిన మంత్రిత్వ శాఖ నుండి క్రియాశీల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించింది.

ముఖ్యమైన ముఖ్యాంశాలు స్వఛతా మే జన్ భాగీదారి : ప్రతిజ్ఞలు, పోటీలు మరియు మొక్కలు నాటే ప్రచారాల ద్వారా సామూహిక మరియు వ్యక్తిగత పరిశుభ్రతను ప్రోత్సహించడం.

మెగా క్లీన్‌లీనెస్ డ్రైవ్‌లు : ఈ ప్రచారాలు రోడ్లు, రైలు స్టేషన్‌లు మరియు నీటి నిల్వలు వంటి బహిరంగ ప్రదేశాలను శుభ్రంగా మరియు సుందరంగా ఉండేలా చేయడంపై ద ృష్టి సారిస్తాయి, అపరిశుభ్రతను తొలగించడంలో ప్రత్యేక శ్రద్ధ వహిస్తాయి.

సఫాయి మిత్ర సురక్ష శివర్లు : ఆరోగ్య సంరక్షణను అందించే ఆరోగ్య మరియు సంక్షేమ శిబిరాలు మరియు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలతో పారిశుద్ధ్య కార్మికులను అనుసంధానం చేస్తాయి.

**ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి ఆయుష్ మంత్రిత్వ శాఖ విజయాలు:**

ఆంధ్రప్రదేశ్‌లోని ఆయుష్ శాఖ 126 ఆయుష్మాన్‌ను విజయవంతంగా నిర్వహించింది ఆరోగ్యం ఆంధ్ర ప్రదేశ్ అంతటా మందిర్ (ఆయుష్) కేంద్రాలు.

ఆయుష్ శాఖ, ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం 256 వ ృద్ధుల సంరక్షణ శిబిరాలను నిర్వహించింది మరియు 12,421 మంది లబ్ధిదారులు ఉన్నారు .

అలాగే, ఆంధ్రప్రదేశ్ అంతటా 104 షెడ్యూల్డ్ తెగల ఆవాసాలలో ప్రజారోగ్య ఔట్రీచ్ ప్రోగ్రామ్‌లను నిర్వహించింది మరియు మాదకద్రవ్యాల దుర్వినియోగ సమస్యలను పరిష్కరించడానికి 4 ఆయుష్ కాలేజీలలో ఆల్కహాల్ డి-అడిక్షన్ సెంటర్‌లను ప్రారంభించింది.

విజయవాడ వరద సమయంలో ఆయుష్ విభాగం విజయవాడలోని 65 వరద ప్రభావిత ప్రాంతాలకు 1 లక్షకు పైగా హెూమియోపతి నివారణ కిట్‌లను పంపిణీ చేసింది మరియు పునరావాస కేంద్రాలలో ఆయుర్వేద వైద్య శిబిరాలను నిర్వహించింది .

కొండపావులూరు గ్రామంలో 100 పడకల CCRYN నేచురోపతి ఇన్‌స్టిట్యూట్‌ను ఏర్పాటు చేస్తున్నారు .

నామ్ (నేషనల్ ఆయుష్ మిషన్) కింద, ఆంధ్రప్రదేశ్ అంతటా ఆయుష్ సేవలను విస్తరించడానికి కేంద్ర ప్రభుత్వం నుండి నిరంతర నిధులు మరియు మద్దతు ఉంది.

అదనంగా, ఆయుష్ మంత్రిత్వ శాఖ వివిధ శిక్షణలు, వెబినార్లు మొదలైన వాటి ద్వారా ఆంధ్రప్రదేశ్‌లోని ఆయుష్ విద్యాసంస్థలకు మద్దతునిస్తోంది.

100 రోజుల్లో ఆంధ్రప్రదేశ్‌లోని CCRAS-RARI, విజయవాడ యొక్క ముఖ్యమైన విజయాలు మరియు కార్యకలాపాలు:

ట్రైబల్ సబ్ ప్లాన్ కింద ఆయుర్వేద మొబైల్ హెల్త్ కేర్ రీసెర్చ్ ప్రోగ్రామ్ మరియు ట్రైబల్ హెల్త్ కేర్ రీసెర్చ్ ప్రాజెక్ట్ వంటి అవుట్‌రీచ్ ప్రోగ్రామ్‌లను విజయవంతంగా అమలు చేస్తోంది.

ఇటీవలి ప్రాజెక్ట్ కింద 'జనరల్ హెల్త్ స్క్రీనింగ్ క్రింద ఎంపిక చేసిన వ్యాధి పరిస్థితులపై ప్రత్యేక ద ృష్టి సారించడం (క్షయ, రక్తహీనత, సికిల్ సెల్ వ్యాధి & పోషకాహార లోపం) మరియు ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్స్ విద్యార్థులలో రక్తహీనత & పోషకాహార లోపం యొక్క ఆయుర్వేద నిర్వహణ ICMR సహకారంతో సికిల్ సెల్ అనీమియాపై అవగాహన తరగతులు మరియు వైద్య శిబిరాలు నిర్వహించబడ్డాయి.

రెండు కోట్ల కంటే ఎక్కువ బడ్జెట్‌తో నడుస్తున్న ప్రాజెక్ట్‌లకు (ఇంట్రామ్యూరల్ మరియు సహకార) నిరంతర నిధులు ఉన్నాయి.

200 మందికి పైగా వాలంటీర్లకు ప్రక ృతి కార్డులు అందజేశారు

ఈ ఇన్‌స్టిట్యూట్ ఆయుష్ వీసా పోర్టల్‌లో నమోదు చేయబడింది.

ఈ ఇన్స్టిట్యూట్, ABDM ( ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్)లో నమోదు చేసుకున్నారు.

SPARK, PG స్టార్, CCRAS PDF మరియు AGNI ద్వారా UG, PG, మరియు PhD విద్యార్థులు మరియు వైద్యుల మధ్య పరిశోధనా విధానాలను CCRAS ప్రోత్సహిస్తుంది. RARI యొక్క పరిశోధన అధికారులు సమీక్షకులుగా వ్యవహరించడం ద్వారా ఈ కార్యకలాపాలను నిర్వహిస్తున్నారు.

RARI, విజయవాడ స్వఛతే హి సేవ , పోషణ్ అభియాన్ పఖ్వాడా, అవయవ దాన దినోత్సవం, రక్తదాన దినోత్సవం మొదలైన కార్యక్రమాలను చురుకుగా నిర్వహించింది.

రాష్ట్ర ఆయుష్ శాఖ వారు 14 వ ృద్ధుల సంరక్షణ శిబిరాల్లో సహాయాన్ని అందించింది.

## గంటాను కలిసిన గృహ నిర్మాణ బోర్డు ఛైర్మన్ తాతయ్య బాబు



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): భీమిలి ఎమ్మెల్యే, మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావును రాష్ట్ర గృహ నిర్మాణ బోర్డు ఛైర్మన్ గా నియమితులైన బత్తుల తాతయ్యబాబు ఆదివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఎన్నికల్లో తాతయ్యబాబు చోడవరం అసెంబ్లీ టికెట్ ఆశించిన విషయం విదితమే. టికెట్ దక్కకపోయినప్పటికీ పార్టీ విజయానికి కృషి చేసినందుకు గుర్తింపుగా ఇటీవల ప్రకటించిన నామినేటెడ్ పోస్టుల్లో ప్రాధాన్యమైన గృహ నిర్మాణ బోర్డు చైర్మన్ పదవిని తాతయ్యబాబుకు ప్రకటించారు. గంటా శ్రీనివాసరావు చోడవరం ఎమ్మెల్యేగా ఉన్నప్పటి నుంచి ఆయనతో తాతయ్యబాబుకు సాన్నిహిత్యం ఉంది. పదవి వచ్చిన సందర్భంగా తనను కలిసిన తాతయ్యబాబును గంటా శ్రీనివాసరావు శాలువాతో సత్కరించి అభినందించారు. రాష్ట్రంలో సకాలంలో గృహ నిర్మాణాల లక్ష్యాన్ని సాధించాలన్నారు. అనేక ఏళ్లుగా పార్టీకి సేవలందించిన తాతయ్యబాబుకు కార్పొరేషన్ చైర్మన్ పదవిని ప్రకటించడం ద్వారా కష్టపడిన వాళ్లకి తగిన గుర్తింపు ఉంటుందని కేడర్ కు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు భరోసా కల్పించారన్నారు.

## విద్యార్థులకు ఉపకార వేతనాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కొణతాల



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): స్థానిక గవరపాలెం. శ్రీ గౌరీ పంచాయతన దేవస్థానం లో దేవి నవరాత్రి మహోత్సవనీ లలో భాగంగా ఆదివారం రాత్రి కొణతాల సుబ్రహ్మణ్యం కళ్యాణ మండపంలో ప్రతిభావంతులైన , విద్యార్థిని విద్యార్థులకు ఉపకార వేతనాలు (స్కాలర్ షిప్) పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ పాల్గొని విద్యార్థులకు ఉపకార వేత పంపిణీ చేశారు. ముందుగా గౌరీ మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. స్వతంత్రం రాకముందే విద్యకి, వైద్యానికి ముఖ్యమైన గ్రహించి అప్పటి పెద్దలు వర్తక సంఘం ద్వారా డిగ్రీ కాలేజీ, ప్రసూతి ఆసుపత్రి నిర్మించారని ఆయన తెలియజేశారు, విద్యార్థి విద్యార్థులు బాగా చదువుకొని తల్లిదండ్రులకు, ఊరికి మంచి పేరు తీసుకురావాలన్నారు, విద్యార్థులకు తల్లిదండ్రులు లలిత కళలు, భరతనాట్యం, యోగా వంటి నేర్పించాలని ఆయన తెలియజేశారు. స్కాలర్షిప్ లు ద్వారా విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి వెళ్ళిన తర్వాత మరో పేద విద్యార్థికి ఆర్థిక సాయం చేయాలన్నారు,ప్రతి విద్యార్థి బాగా చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. ప్రతి విద్యార్థి బాగా చదివి ఐఏఎస్ ఐపీఎస్ చదవాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో. పెద్దలు మళ్ల సాంబశివరావు, ఆలయ అధ్యక్షులు కర్రి సన్యాసి నాయుడు, కార్యదర్శి బొడ్డేడ రామ సత్యనారాయణ, కోశాధికారి శరగడం జగదీష్, ఉపాధ్యక్షులు ఆళ్ల మహాలక్ష్మి నాయుడు, సహాయ కార్యదర్శి మల్ల సూర్యప్రకాశరావు, ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.


**ఈస్ట్ కోస్ట్ రైల్వే**

రైల్ కోచ్ రెస్టారెంట్ కొరకు
ఇ-వేలం

వేలం క్యాటలాగ్ నెం. CAT-CoRe-00027

లాటు నెం./క్యాటగిరి. MSS-WAT-VSKP-RCR-51-24-2 (మిసిలేనియస్-స్టాటిక్-సర్వీసెస్-రైల్ కోచ్ రెస్టారెంట్)

వివరణ: ఈస్ట్ కోస్ట్ రైల్వే, వాల్తేరు డివిజన్ నందు PRS కాంప్లెక్స్, విశాఖపట్నం రైల్వే స్టేషన్ వద్ద రైల్ కోచ్ రెస్టారెంట్ ఏర్పాటు చేయుట, ఆపరేషన్ మరియు మేనేజుమెంట్ చేయుటను ఆయిదు సంవత్సరాల కాలం నిర్వర్తించుట.

లాటు ప్రారంభ తేదీ & సమయం: 15.10.2024న 1100 గంటలు. లాటు ముగింపు తేదీ & సమయం: 15.10.2024న 1130 గంటలు.

కనీస పెంపుదల (%): 0.2%, లాటు స్టేటస్: డ్రాఫ్ట్ క్యాటలాగ్ నందు కొత్తది.

పూర్తి సమాచారం లభించు వెబ్‌సైట్: www.ireps.gov.in

సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్, వాల్తేరు

PR-598/P/24-25


## 104లో ప్రారంభమైన దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు

### అమ్మవారి సేవలో వాసుపల్లి గణేష్‌కుమార్



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): మాజీ ఎమ్మెల్యే దక్షిణ నియోజక వర్గం వైసీపీ సమన్వయకర్త వాసు పల్లి గణేష్కుమార్ ఆధ్వర్యంలో ప్రతి ఏడాది 104 కార్యాలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతాయి. ఈ మేరకు సోమవారం ఉదయం అమ్మవారిని ప్రతిష్టించి శరన్నవరాత్రి ఉ త్ స వా ల ు ప్రారంభించారు. శాంతి రూపాన కనకదుర్గమ్మ అవతారంలో ప్రతిష్టించి ఆధ్యాత్మిక కార్యక్రమాలతో ధూప దీప నైవేద్యాలతో ప్రతిరోజు ప్రత్యేక పూజలు హోమాలు జరుగుతుంటాయి. దక్షిణ ప్రజలు, నాయకులు కార్యకర్తలు అలానే విశాఖ, ఉత్తరాంధ్ర, ప్రాంతాలతో పాటు లోక శాంతిని కాంక్షిస్తూ దసరా సంబరాలు పురస్కరించుకొని వాసుపల్లి గణేష్ కుమార్ ప్రతి ఏటా అమ్మవారిని ఆరాధిస్తారు. వాసుపల్లి గణేష్ కుమార్ కుటుంబ సమేతంగా కనకదుర్గమ్మకు కుంకుమాభిషేకాలు, అన్నదానం, వివిధ సేవా కార్యక్రమాలతో పాటు ఈ నవరాత్రి రోజులు ప్రత్యేక పూజలు జరుగుతాయి. ఈ సందర్భంగా వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ తెలుగువారు ఎక్కడ ఉన్నా పిలిస్తే పలికే దైవం శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి దసరా సంబరాలు రాష్ట్రవ్యాప్తంగా ఎంతో భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తుంటారన్నారు. తమ కార్యాలయ ప్రాంగణంలో అమ్మవారిని ప్రతిష్టించి శరన్నవరాత్రులు అనంతరం పలు సాంస్కృతిక కార్యక్రమాలతో వైభవంగా తిరు ఊరేగింపు ఉత్సవం, అణుపు కార్యక్రమాలు జరుగుతాయని ఈ సందర్భంగా తెలిపారు. అలాగే వైసిపి పెద్దలకు, వైసీపీ శ్రేణులకు, ముఖ్యంగా దక్షిణ నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు ప్రజలకు, శ్రేయోభిలాషులకు దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.

# నిధి పోర్టల్ ద్వారా ఏపీజీఎల్ఐ సేవలు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): నిధి పోర్టల్ ద్వారా ఏపీజీఎల్ఐ (ఆంధ్రప్రదేశ్ సాధారణ జీవిత భీమా) సేవలను పొందాలని ఉమ్మడి విశాఖపట్నం జిల్లా ఎ.పి.జి.ఎల్.ఐ సంయుక్త సంచాలకులు ఎం. ఝాన్సీలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు.

విశాఖపట్నం కేంద్రంగా విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లోని ప్రభుత్వ ఉద్యోగులకు ఏపీజీఎల్ఐ జీవిత బీమా సేవలు అందిస్తోందని గుర్తు చేశారు. దానిలో భాగంగా మే నెల 24 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ఎ.పి.జి.ఎల్.ఐ సేవలు ఆఫ్ లైన్ నుంచి నిధి పోర్టల్ కు బదలాయింపు జరిగాయని, ఈ విషయాన్ని పాలసీదారులు గుర్తించి సేవలను ఆన్లైన్ లోనే పొందాలని సూచించారు.

మే 24 నుంచి నేటి వరకు ఉమ్మడి విశాఖపట్నం జిల్లా పరిధిలో గల ఎ.పి.జి.ఎల్.ఐ పాలసీదారులకు చెందిన 1,368 పరిణితి, మరణ క్లైములు, 503 ఋణ దరఖాస్తులను ఆమోదించి వారి డీడీవోల నిధి పోర్టల్ లాగిన్ కు పంపించినట్లు పేర్కొన్నారు. డిడిఓలు నిధి పోర్టల్ లాగిన్ కు వచ్చిన ఆమోదిత క్లెయిమ్ లు, రుణ చెల్లింపుల కొరకు సిఎఫ్ఎంఎస్ ద్వారా బిల్లు జనరేట్ చేసి, సబ్మిట్ చేయవలసి ఉందని ప్రకటనలో స్పష్టం చేశారు. అదేవిధంగా ఉద్యోగి బేసిక్ పే స్లాబ్ రేట్ ప్రకారం మొదటి పాలసీ బాండ్ ను వారి కార్యాలయ డీడీవో నిధి లాగిన్ లో మాత్రమే జనరేట్ చేయాలని వారి ప్రీమియంను మొదట నెల జీతం బిల్లులో రికవరీ పెట్టాల్సి ఉంటుందని తెలిపారు. పాలసీదారులకు వారి నిధి పోర్టల్ లాగిన్ లో బేసిక్ పేలో 15% వరకు స్వచ్ఛందంగా పెంచుకొనే సౌలభ్యం ఉందని తెలిపారు. అలాగే ఏపీజీఎల్ఐ కార్యాలయం త్వరలోనే జిల్లా పరిషత్ సమీపంలో ఉన్న ఇంటిగ్రేటెడ్ కమర్షియల్ కాంప్లెక్స్ భవనానికి మారనుందని పేర్కొన్నారు.

## సామాజిక భవనం పనులు పూర్తి చేయండి



పరవాడ, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి జిల్లా, పెందుర్తి నియోజకవర్గం,పరవాడ మండలం, నాయుడుపాలెం పంచాయతీ పరిధిలో ఉన్న గంగు నాయుడుపాలెం గ్రామము సామాజిక భవనం, గత 28 సంవత్సరాల కిందట కీర్తిశేషులు మాజీ శాసనసభ్యులు, పైల అప్పలనాయుడు ( నాయుడు బాబు) మండల అధ్యక్షులుగా, పైల జయలక్ష్మి ఉన్నప్పుడు, ఈ సామాజిక భవనం కట్టడం జరిగింది,నిధులు పూర్తిస్థాయిలో, లేకపోవడం వల్ల కమ్యూనిటీ హాల్ సగం వరకే పూర్తయింది, ఆనాటి నుంచి ఈనాటి వరకు ఎంతోమంది ఎమ్మెల్యేలు అధికారాన్ని చేపట్టిన కమ్యూనిటీ హాల్ గురించి ఎవరో పట్టించుకోలేదు,ఈసారైనా మా గ్రామ ప్రజల కోరిక మేరకు, కమ్యూనిటీ హాలు పూర్తి చేయాలని, ఉత్తరాంధ్ర బీసీ ఉపాధ్యక్షులు కుండ్రాపు కృష్ణం నాయుడు ఉమ్మడి కూటమి ప్రభుత్వ పాలకులకు, ప్రభుత్వ మండల అధికారులకు, పంచాయితీ పరిపాలన విభాగ నాయకులకు విన్నవించుకున్నారు.

## శ్రీనుబాబు నేతృత్వంలో జర్నలిస్టుల దసరా సంబరాలు



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విజయ దశమి పండుగ మనందరి జీవితాల్లో ఆనందం తీసుకు రావాలని విమ్స్ డైరెక్టర్ కె.రాంబాబు ఆకాంక్షించారు. ఏపీ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్, ఏపీ బ్రాడ్ కాస్ట్ జర్నలిస్టుల అసోసియేషన్, ఏపీ స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అసోసియేషన్ల సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం నగరంలోని అల్లూరి విజ్ఞాన కేంద్రంలో జరిగిన జర్నలిస్టుల దసరా పండుగ సంబరాలు అంబరాన్నంటాయి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాంబాబు మాట్లాడుతూ సమాజంలో జర్నలిస్టులు నిత్యం పని ఒత్తిడిలో ఉంటూ విశ్రాంతి లేని బిజీ జీవితం గడుపు తున్నారని వారికి, వారి కుటుంబాలకు పర్వ దినాల సందర్భంగా ఆహ్లాదం, ఆనందం కలిగించేందుకు ఇటువంటి సాంస్కృతిక, వినోద కార్యక్రమాలు దోహదము చేస్తాయన్నారు..

జర్నలిస్ట్ ల ఆరోగ్య సమస్యల బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి అని కోరారు..విమ్స్ లో జర్నలిస్ట్ లకు పూర్తి స్థాయిలో ఉచిత సేవలు నిరంతరం అందిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏపీ వర్కింగ్ జర్నలిస్ట్ ల ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిజి. ఆంజనేయులు,జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు లు మాట్లాడుతూ విజయ దశమి పర్వదినంతో ప్రతీ ఒక్కరు మరింత ఉన్నతము గా ఉండాలి అని వీరు ఆకాంక్షి0చారు.. జర్నలిస్టుల జీవితలక్ష్యం అయిన ఇండ్ల స్థలాల సాధన కోసం ప్రభుత్వ పెద్దలను పలుమార్లు కలసి విన్నవించామన్నారు. అది త్వరలోనే కూటమి ప్రభుత్వం ద్వారా సిద్ధిస్తుందని వీరు ఆశాభావం వ్యక్తం చేశారు. అర్హులైన జర్నలిస్టుల అక్రిడిటేషన్ సమస్యలు పరిష్కారం కోసం గట్టిగా ప్రయత్నిస్తామన్నారు. త్వరలో మంత్రులు ద్వారా జర్నలిస్ట్ ల సమస్యలు పరిష్కారం కోసం ప్రయత్నం చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న జర్నలిస్టుల సంఘం నగర అధ్యక్షుడు పోతుమహంతి నారాయణ్ మాట్లాడుతూ జాతీయ జర్నలిస్టుల సంఘం జర్నలిస్టుల సంక్షేమానికి పూర్తిగా కట్టుబడి ఉందని, ఈ దశరా సందర్భంగా జర్నలిస్టుల కుటుంబ సభ్యులంతా ఒక చోట చేరి సంబరాలు ఘనంగా నిర్వహించు కోవడం ఆనందంగా ఉందన్నారు. జర్నలిస్టుల అల్పాహారాలతో ప్రారంభమైన ఈ దశరా సంబరాల కార్యక్రమంలో ప్రదర్శించిన పలు సంగీత సాహిత్య నృత్య ప్రదర్శనలు ఆహూతులను



అలరించాయి. కార్యక్రమంలో మధ్యలో పలు సార్లు లక్కీ డిప్ ద్వారా ఎంపికైన వారికి పలు బహుమతులను అందించారు. ఆల్పాహారంతో ప్రారంభం ఐన ఉత్సవాలు అధ్యంతరము సందడి నింపాయి..మధ్యాహ్నము విందు అనంతరం స్వీట్ ప్యాకెట్స్ పంపిణీ చేశారు.మహిళలు అందరికి చీరలు పంపిణీ చేసారు., అర్బన్ యూనిట్ ప్రధాన కార్యదర్శి జి. శ్రీనివాస్ రావు,ఏపీ బ్రాడ్ కాస్ట్ జర్నలిస్టుల అసోసియేషన్ ప్రెసిడెంట్ ఈరోతి ఈశ్వరరావు, కార్యదర్శి మదన్, జర్నలిస్టుల ఫెడరేషన్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ ఎ.సాంబశివరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ డి.రవికుమార్, పితాని ప్రసాద్,ఫోటో జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులుపై.. రామ కృష్ణ..ఏపీ స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు జగన్ మోహన్, కార్యదర్శి శ్రీనివాసరావు వివిధ కార్యవర్గాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## కమల్‌బైద్‌కు సత్కారం



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆదివారం జరిగిన రోటరీ క్లబ్ విశాఖ పోర్ట్ సిటీ బోర్డు సమావేశంలో, రోటరీ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ నుండి బెనిఫాక్టర్ సర్టిఫికేట్ అందుకున్న రోటరీ కమల్ బైద్ క్లబ్లో గత ముప్పై ఏడు సంవత్సరాలుగా సేవలందిస్తున్నందుకు సన్మానించారు ప్రత్యేక సేవలకు సంబంధించి అనేక అవార్డులు అందుకున్నారు.

## అనగనగా...

మన ఆలోచనలు ఎలా ఉంటాయో, మనం అలానే అవుతాం" అని అన్నాడు స్వామీజీ తన శిష్యులతో ఒక ఆలోచన నాటితే దాని* *ఫలాన్ని తప్పక* అందుకుంటారు. దీనికి ఒక చిన్న కథ చెప్తాను వినండి"

ఒక రాజు తన రాజ్యంలో* *ఏనుగుపై సంచరిస్తూ ఉన్నాడు. హఠాత్తుగా బజారులోని ఒక దుకాణం దగ్గర అయిపోయాడు. "ఎందుకో నాకు తెలియట్లేదు, కాని ఈ షాపు యజమానిని ఉరిశిక్ష వేయాలనిపిస్తోంది" అని తన మంత్రితో అన్నాడు రాజు.

విన్న మంత్రి నిర్ఘాంత పోయాడు. 'ఎందుకని' అని రాజును అడిగేలోపే రాజు ముందుకు వెళ్లిపోయాడు.

మరుసటి రోజు మంత్రి ఒక సాధారణ పౌరుని వలె ఆ గంధపు చెక్కల యజమానిని చూడటానికి దుకాణం దగ్గరికి వెళ్ళాడు. మాటలు కలిపి, 'వ్యాపారం ఎలా ఉంది?' అని అడిగాడు గంధపు చెక్కలు అమ్మే దుకాణం యజమానిని మంత్రి.

విచారంగా అన్నాడు, "వ్యాపారం ఏమీ సరిగా సాగడం లేదు. ఎవరూ గంధపు చెక్కలు కొనడానికి రావట్లేదు. అందరూ వచ్చి గంధపు చెక్కుల నాణ్యత చాలా బాగుంది అని మెచ్చుకునేవారు. గంధం చెక్కల రంగు, వాసన చూసి ఆనందించే వారే కానీ, కొనేవాళ్ళు అసలు ఉండటం లేదు. అతనికి ఉన్న ఒకే ఒక్క ఆశ ఉండేది...కనీసం ఆ దేశపు రాజు చనిపోతే, గంధపు చెక్కలుఅతని దహనసంస్కారాలకి కొంటారు కదా అని

ఆ చుట్టుపక్కల ఎక్కడ గంధపు చెక్కల దుకాణాలు లేవు. కాబట్టి రాజు చనిపోయినప్పుడు తప్పనిసరిగా తన వద్దకే వచ్చి గంధపు చెక్కలు కొంటారు అని ధీమా! గంధపు చెక్కలను ఆ సమయంలో అమ్మి ధనం సంపాదించవచ్చు అని అనుకున్నాడు .

మంత్రికి ఇది విన్నాక రాజు అతని దుకాణం ముందు ఆగి ఇతనికి ఉరిశిక్ష వేయాలని ఎందుకు అనుకున్నాడు అర్థమైంది.

ఆ దుకాణం యజమాని చెడు* *ఆలోచన ఆ దుకాణానికి దగ్గరగా వెళుతున్న రాజును తాకి ఉండవచ్చు. దాంతో రాజు కూడా అతనిని చంపాలి అనే దురాలోచన వచ్చి ఉండవచ్చు.

మంత్రి ఒక్కక్షణం ఈ విషయమై ఆలోచించాడు.* తను ఎవరో చెప్పకుండా, గంధపు చెక్కల యజమాని నుంచి కొన్ని గంధపు చెక్కలను కొన్నాడు. ఆ దుకాణం యజమాని ఎంతో సంతోషించాడు. గంధపు చెక్కలను చక్కగా ఒక పొట్లంలో చుట్టి మంత్రికి ఇచ్చాడు.

మంత్రి రాజభవనానికి తిరిగి వచ్చి, నేరుగా రాజు సభ నడుపుతున్న సభా మందిరానికి వెళ్ళాడు. "గంధపు చెక్కల దుకాణపు యజమాని గంధపు చెక్కలను తమకు బహుమతిగా *ఇచ్చాడు" అని మంత్రి గంధపు చెక్కల పొట్లాన్ని రాజు చేతిలో ఉంచాడు.

రాజు ఆశ్చర్యపోయాడు.* *గంధపుచెక్కల పొట్లాన్ని విప్పినప్పుడు రాజు చాలా ఆనందించాడు ..అందులో నుంచి చక్కటి పరిమళం ఆయన ముక్కుపుటాలను తాకింది..

రాజు ఆనందించిన వాడై కొన్ని బంగారు నాణాలను గంధపు చెక్కల యజమానికి బహుమతిగా పంపించాడు.

అదే సమయంలో రాజు తన మనస్సులో అతనికి ఉరిశిక్ష వేయాలన్న ఆలోచన వచ్చినందుకు చాలా సిగ్గుపడ్డాడు.

అక్కడ రాజు పంపిన బంగారు నాణేలను తీసుకున్న గంధపు చెక్కల దుకాణపు యజమాని కూడా ఆశ్చర్యపోయినాడు! రాజు యొక్క మంచి గుణగణాలను పొగడటం ప్రారంభించాడు, ఎందుకంటే రాజు పంపిన బంగారు నాణాల వల్ల తన పేదరికం నుంచి బయటపడ్డాడు!

కొంత సమయం తర్వాత అతను రాజు పట్ల తనకు కలిగిన చెడు ఆలోచనల గురించి పశ్చాత్తాప పడ్డాడు.

మనం ఒక మనిషి పట్ల మంచి ఆలోచన కలిగి ఉంటే అది మనకు పెనక్కి మంచిని కలిగిస్తుంది. అదే మనం ఒక వ్యక్తి పట్ల చెడు ఆలోచనలు కలిగి ఉంటే మనకు మళ్ళీ ఏదో ఒక రూపంలో చెడు ప్రభావం తగులుతుంది.

"కర్మ అంటే ఏమిటి?" అడిగాడు స్వామీజీ.

చాలామంది "మన మాటలు, మన చేతలు, మన పనులు, ఇవే కర్మ అంటే" అని అన్నారు.

స్వామిజీ తన తలను అడ్డంగా ఊపారు కాదనునట్టుగా ,

"నీ ఆలోచనలే నీ కర్మ" అని ముగించారు.

# కేజీహెచ్‌లో సుభోజనానికి నూతన భోజన వసతి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** సోమవారం కేజీహెచ్ లో హరే కృష్ణ మూవ్ మెంట్ టచ్ స్టోన్ చారిటీస్ వారి సౌజన్యంతో భోజనం నూతన భోజనం సౌకర్యం కౌంటర్ ను దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు ప్రారంభించారు. ఈ సందర్భంగా కేజీహెచ్ విచ్చేసిన గౌరవ శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ గారికి సూపర్డెంట్ డాక్టర్ శ్రీ శివానంద గారు, హరే కృష్ణ మూవ్మెంట్ పెద్దలు సాదరంగా స్వాగతం పలికారు. రోగుల సౌకర్యార్థం హరే కృష్ణ మూమెంట్ వారు ఇలాంటి మంచి కార్యక్రమం ఏర్పాటు చేయడం శుభ పరిణామం అని అన్నారు. కేజీహెచ్ లో నూతన భవనాల తో పాటు మరిన్ని సేవలు అందించుటకు స్థానిక శాసనసభ్యులు గా కృషి చేస్తానని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే గారి సూచన మేరకు శ్రీ వెంకటపతి రాజు గారు 10 వేల రూపాయల చెక్ ను వంశీకృష్ణ గారి చేస్తులమీదుగా నిర్వాహకులను అందజేశారు.కార్యక్రమంలో కేజీహెచ్ సూపర్ఇండెంట్ డాక్టర్ శివానంద, ప్రిన్సిపాల్ రాజు గారు, పెద్దలు దాస్, స్థానిక కార్పొరేటర్ శ్రీమతి అప్పల రత్నం, కూటమి నేతలు శివ ప్రసాద్ రెడ్డి, యజ్ఞశ్రీ, సిఎం రమణ, గాయత్రి, జోగి రాజు, హరే కృష్ణ మూవ్మెంట్ పెద్దలు, కేజీహెచ్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రపంచ ప్రమాణాలకు అనుగుణంగా సాంప్రదాయ వైద్యం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** సాంప్రదాయ భారతీయ వైద్యం ప్రపంచ ప్రమాణాలకు అనుగుణంగా ఉందని ఇండియన్ఫార్మాసిస్ట్అసోసియేషన్రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ఆదిత్య రంగనాథ్వెంపల అన్నారు. శ్రీ గౌరీ గ్రంథాలయంలో ఆరోగ్యం-అనారోగ్యం-జాగ్రత్తలు అంశంపై సోమవారం జరిగిన సదస్సులో ఆయన ప్రసంగించారు. సాంప్రదాయ వైద్య విధానాలకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం గ్లోబల్రిపోజిటరీ ను స్థాపించాలని, ఆరోగ్య సంరక్షణలో సాంప్రదాయ వైద్యాన్ని భాగస్వామ్యం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఇది రాబోయే తరాలకు ఉపకరిస్తుందని ఆయన చెప్పారు. ప్రస్తుతం సాంప్రదాయ వైద్యం, యోగ, ఆయుర్వేదం, సిద్ధ, యునానిల వైద్యం వైపు ప్రజలు మొగ్గు చూపుతున్నారన్నారు. టెలిమెడిసిన్, ఆర్టిఫిషియల్ఇంటెలిజెన్స్, బిగ్డేటా అనలిటిక్స్ఆరోగ్య సంరక్షణలో సాంకేతిక పురోగతులలో ఉన్నాయని ఆ సేవలను సాంప్రదాయ వైద్యంతో అనుసంధానించాలని ఆయన చెప్పారు. సాంప్రదాయ, ఆధునిక వైద్యాల మధ్య అత్యాధునిక శాస్త్రీయ పరిశోధనలతో సమన్వయాన్ని ప్రోత్సహించాలని ఆయన కోరారు. యాంటీ బయోటిక్స్వినియోగాన్ని పరిమితం చేయాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచిస్తున్నా వినియోగం ఎంతమాత్రం తగ్గడం లేదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. యాంటీ బయోటిక్స్ అతి వాడకంతో ... అత్యవసర పరిస్థితుల్లో ఔషధాలు పనిచేయవన్నారు. వ్యవసాయరంగంలోనూ యాంటీ బయాటిక్స్వర్వినియోగాన్ని అరికట్టాలని డాక్టర్ఆదిత్య రంగనాథ్వెంపల డిమాండ్చేశారు. ఈ సందర్భంగా జుట్టు రాలటం, గుండెపోటు, ముఖం మీద మడతలు, బరువు తగ్గుట, ప్లేట్లెట్స్, కంటిచూపు, పులిపిర్లు, నిద్రలేమి, హైపటైటిస్మొదలగు వ్యాధుల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి ఆయన సదస్సులో వివరించారు. లైఫ్ ఎల్లో ర్డియాక్డాక్టర్దాడి జీవీఎస్సూర్య చాందిని మాట్లాడుతూ నాడీ వ్యవస్థ ద్వారా వ్యాధుల నిర్ధారణ, ఆరోగాన్ని మెరుగుపరుచురోవడం, బలహీనమైన నాడీ వ్యవస్థ లక్షణాలు, చికిత్స విధానాల గురించి వివరించారు. యోగ, నేచరోపతి స్పెషలిస్ట్వరాపల్లి ప్రత్యూష మాట్లాడుతూ యోగ, ప్రకృతి వైద్యంలను విద్యా సంస్థల్లో ఖచ్చితంగా అమలు చేయాలని డిమాండ్చేశారు. పరిపూర్ణ ఆరోగ్యంలో మానసిక ఆరోగ్యం కీలకమన్నారు. శ్రీ గౌరీ గ్రంథాలయ కార్యదర్శి కాండ్రేగుల వెంకటరమణ అధ్యక్షతన జరిగిన సదస్సులో అధ్యక్షుడు డి.నూకఅప్పారావు, ఉపాధ్యక్షుడు కాండ్రేగుల జగ్గారావు, మాజీ కార్యదర్శి మళ్ల బాపునాయుడు, సదస్సు సమన్వయకర్త విల్లూరి రాజేష్, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# కాలుష్యం బాధ నుండి కాపాడాలని 'తాడి' ప్రజల వేడుకోలు

**పరవాడ ,(విశాఖ సమాచారమ్):** తాడి తరలిస్తారా! ఆ కంపెనీలు మూసేస్తారు!? యాక్టినోస్ లో పేలుడు నేపథ్యం పలు ఉద్యమాల పూర్వ రంగంలో అప్పటి జిల్లా కలెక్టర్ తాడిని ఆనుకొని ఉన్న ఏడు ఫార్మా కంపెనీలు మూసివేయాలన్నా ఆదేశాలు ఇప్పుడు మళ్లీ తెరమీదకు వచ్చాయి. నాడు తాడి తరలింపు కోసం ఉద్యమించిన నేతలు ఇప్పుడు అధికారంలోకి వచ్చారు. జవహర్ లాల్ నెహ్రూ ఫార్మసిటీ లోని ఏడు కంపెనీలు తాడికి అతి సమీపంలో ఉన్నాయి. కనీసం 50 మీటర్ల బఫర్ జోన్ కూడా లేదు. తరచూ ప్రమాదాలు జరుగుతూ విషవాయువులను సైతం పెద జల్లుతున్నాయి. తాడి గ్రామానికి చెందిన అనేకమంది కిడ్నీ, శ్వాస కోస, చర్మ తదితర వ్యాధులతో బాధపడుతున్నారు. వీరిని వీరి సమస్యను పట్టించుకోవలసిన ప్రభుత్వాలు, న్యాయస్థానాలు ఆ దిశగా చర్యలు తీసుకున్న అధికారులు మాత్రం అడ్డగోలు కంపెనీలను తెరిపించేందుకు తాత్కాలిక అనుమతులు జారీ చేస్తున్నాయి. తాత్కాలిక అనుమతులతో ఫార్మా కంపెనీలు తాడి ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నారు. ఫార్మా కంపెనీలకు ప్రజలకు మధ్యవర్తి పేరుతో క్లబ్బుకి అసోసియేషన్ కి తేడా తెలియని కొంతమంది నయా ఏర్నలిస్టులు ఫార్మా కంపెనీలలోకి చొరబడి ప్రజల ఆరోగ్యాన్ని తాకట్టు పెడుతున్నారు. దీనిపై ప్రజా ఉద్యమానికి శ్రీకారం చుట్టాల్సిన అత్యవసర పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఇందుకోసం ప్రజా సంఘాలు ఏకం కావాలి.

నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ చెబితేసే గాని కనీసం తాడికి త్రాగునీటి సౌకర్యం కల్పించలేని ఫార్మా సంఘాలు ఎక్కడో వరదల్లో బురద కడిగేసామంటూ నయా ప్రచారాలకు తెగబడుతున్నారు.

# డైట్ కళాశాలలో ప్రతిపాదిత ఏ క్యూ ఏ ఆర్ నిబంధనలు మరియు విధివిధానాల గురించి అవగాహన సదస్సు




**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్థానిక దాడి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ అటానమస్ కళాశాలలో ఈ రోజు అటానమస్ ప్రతిపాదిత ఏ క్యు ఏ ఆర్ నిభందనలు మరియు విధివిధానాల గురించి అవగాహన సదస్సు నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ చప్పా రమేష్ ,ప్రొఫెసర్ & డీన్, ఐ క్యు ఏ సి కార్యక్రమం నకు విచ్చేసి కళాశాల బోధనా సిబ్బంది కి నూతన విద్యావిధానాల గురించి కొత్త ఆవిష్కరణ ల గురించి వివరించారు. విద్యార్థులకు తమ సిలబస్ను సులభంగా అర్థమవడానికి తీసుకోవలసిన నూతన విధివిధానాలను, మెళుకువలను తెలియచేసారు. విద్యా ప్రమాణాలను పెంపొందించడానికి తద్వారా విద్యార్థిని విద్యార్థులు ప్రస్తుత పోటీ ప్రపంచంలో అదికమించడానికి ఎంతో దోహద పడతాయి. ఈ సందర్భం గా కళాశాల చైర్మన్ దాడి రత్నాకర్ మాట్లాడుతూ ఎప్పటికప్పుడు ఆధునిక సాంకేతికను అందిపుచ్చు కొని విద్యార్థులకు నాణ్యమైన క్రమశిక్షణ విలువలతో కూడిన విద్యను అందించడం జరుగుతుంది అని తెలియచేసారు.

కళాశాలలో గల క్వాలిటీ ఎసూరెన్స్ విభాగం కో ఆర్డినేటర్ డాక్టర్ ఎ.ఎస్.ఎల్.కె గోపాలమ్మ మాట్లాడుతూ నిరంతరం కళాశాలలో విద్యార్థులకు క్వాలిటీ ఎడ్యుకేషన్ అందించడం లో తమ సిబ్బంది ఎల్లప్పుడూ ముందు ఉంటారని తెలియ చేసారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వైకుంఠరావు వివిధ విభాగాధిపతులు మరియు అధ్యాపక అదయాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ విజయ దుర్గాదేవి అమ్మవారిని దర్శించుకున్న 7వ వార్డు కార్పొరేటర్ పిల్లా మంగమ్మ దంపతులు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మధురవాడ టైలర్స్ కాలనీలో వేంచేసి ఉన్న శ్రీ శ్రీ శ్రీ విజయ దుర్గాదేవి అమ్మవారి శరన్నవరాత్రి మహోత్సవములను పురస్కరించుకొని సోమవారం ఉదయం శ్రీ లలితా త్రిపుర సుందరి దేవి అవతారంలో కొలువుతీరిన అమ్మవారిని 7వ వార్డు కార్పొరేటర్ పిల్లా మంగమ్మ, టిడిపి నగర కమిటీ కార్యదర్శి పిల్లా వెంకటరావు దంపతులుదర్శించుకున్నారు.వారికి ఆలయ ధర్మకర్త మండలి సభ్యులు మర్యాదలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ ప్రధాన అర్చకులు శ్రీకాంత్ శర్మ అమ్మవారి తీర్థప్రసాదాలు, ఆశీర్వచనాలు అందజేసి శాలువతో సన్మానించారు.. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త బంగారు సుబ్బారావు,బంగారు లక్ష్మీ ధర్మకర్త మండల సభ్యులు, తెంటు మాధవి, బంగారు అశోక్ కుమార్, బంగారు ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

# మంచి నాటకానికి ఎప్పుడూ ప్రజాదరణ ఉంటుంది



**అనకాపల్లి. (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి గవరపాలెం శతకం పట్టు శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కర్రి రమేష్ జ్ఞాపకార్థం నిర్వహిస్తున్న ఉభయ తెలుగు రాష్ట్రాల నాటకోత్సవాలలో భాగంగా నాటక ప్రదర్శనలు మాజీమంత్రి స్థానిక శాసనసభ్యులుకొణతాల రామకృష్ణ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. కర్రి రమేష్ జ్ఞాపకార్థం నిర్వహిస్తున్న ఈ పోటీలు స్థానిక గవరపాలెం పరమేశ్వరి పార్క్ వద్దనున్న శ్రీ గౌరీ సేవా సంఘం మల్ల జగన్నాథం కళ్యాణ మండపంలో నిర్వహించ పడుతున్నాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామకృష్ణ మాట్లాడుతూ నాటకం సజీవంగా ఉండాలని ప్రతి ఒక్కరు నాటకాన్ని ప్రోత్సహించాలని అన్నారు. టీవీ వచ్చిన తర్వాత సినిమా పని అయిపోయిందని భావించారు. అయితే నేడు కోట్ల రూపాయల రికార్డులను సినిమా తిరగరాస్తుందని ఆయన అన్నారు. గిద్దనాపల్లిలో పంతం పద్మనాభం ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి నాటక పోటీలను ఘనంగా నిర్వహించేవారు. అదేవిధంగా స్థానిక దిబ్బ వీధి కొబ్బరి తోటలో నాటక పరిషత్ లు నిర్వహించారన్నారు. మంచినాటకాన్ని ప్రజలు ఎప్పుడు ఆదరిస్తారు అన్నారు. ఈ నాటకోత్సవానికి వచ్చిన ప్రేక్షకులను చూస్తుంటే నాటకం సజీవంగా ఉంటుందని భావిస్తున్నాను. కళాపోషకులు ఉన్నంతవరకు నాటకం అజరామరంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో కనకదుర్గమ్మ ఆలయ వ్యవస్థాపకులు పివి రమణ, ఉత్సవ కమిటీ చైర్మన్ భీమరశెట్టి వరహా నూకరాజు, నాటక విరాళ దాత కర్రి సన్యాసినాయుడు, నాటక పర్యవేక్షకులు మాజీ కౌన్సిలర్, కేఎం నాయుడు, మాజీ కౌన్సిలర్ కొణతాల మురళీకృష్ణ, కనకదుర్గమ్మ ఆలయ నిర్వహకులు కాండ్రేగుల నాయుడు, తదితరులు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వాకర్స్ క్యాబినెట్ సమావేశం

## పీఆర్వో కమల్ బైడ్‌కు ఘన సత్కారం




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** స్థానిక ఎంవీపి కాలనీ లోని ఐఐఎం క్యాంపస్ లో వాకర్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 101 గవర్నర్ కె.రంగారావు అధ్యక్షతన క్యాబినెట్ 3వ కౌన్సిల్ మీటింగ్ ఆహ్లాదంగా జరిగింది. ఈ సందర్భంగా

వాకర్స్ ఇంటర్నేషనల్ ఉద్యమంలో స్ఫూర్తిమంతమైన కీలక పాత్ర పోషిస్తున్న , ప్రముఖ సంఘ సేవకులు వాకర్స్ ఇంటర్నేషనల్ పి ఆర్ ఓ *కమల్ బైడ్* సేవలను కొనియాడుతూ ఆ సంస్థ ప్రతినిధులు ఆర్. సత్యనాథం, నండూరి రామకృష్ణ, ఉప్పలపాటి శుభ, కే ద్వారకానాథ్, నరసింహారావు, చెక్కా అప్పారావు, వెంకటరాజు, నాగార్జున,సిహెచ్. శ్రీనివాసరాజు, వంశీ చింతలపాటి తదితరులు ఘనంగా సత్కరించారు. ఈ సమావేశాల్లో పాల్గొన్న 150 మంది పైగా వాకర్స్ క్లబ్స్ అధినేతలు పర్యావరణహితార్థం నార సంచులను కమల్ బైడ్ బహూకరించారు.

# యంగ్ మెన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** శ్రీ శ్రీ దుర్గాదేవి శరన్నవరాత్రుల సందర్భంగా పరవాడలో యంగ్ మెన్స్ అసోసియేషన్స్ వారి ఆధ్వర్యంలో గ్రామ మహిళలచే ఆదివారం రాత్రి విశాఖ డైరీ వద్ద ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో 19 మంది మహిళలు పాల్గొనగా వారిలో ముగ్గురికి మొదటి బహుమతిగా భాగ్యవతి 2116, రెండవ బహుమతిగా చుక్క దేవి 1116, మూడవ బహుమతిగా కీర్తి 516 గెలుచుకున్నారు. ఈ పోటీలలో పాల్గొన్న మిగిలిన వారికి కూడా కన్సిలేషన్ ప్రైజ్ అందిస్తున్నట్లు కమిటీ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చుక్కా రాము నాయుడు, టిడిపి నాయకులు పైల రామచంద్రరావు, రొంగళి అప్పలనాయుడు, చుక్క నమో, గండి సురేష్, చుక్క గోపి, బొడ్డు బుజ్జి, బండారు ఆనంద్, ద్వారపూడి శ్రీనివాసరావు, తేలు రామనాజీ, గండి శ్రీనివాసరావు, బయలపూడి పైడితల్లమ్మ, ధరాల ప్రసాద్, కర్రి సూరిబాబు, శిర సన్నీ తదితరులు పాల్గొన్నారు.

# విజయనగరం పరిష్కార వేదికకు 161 వినతులు

**విజయనగరం:** ప్రజా ఫిర్యాదుల విభాగానికి వచ్చిన వినతులకు నాణ్యమైన, ఖచ్చితమైన సమాధానాలు ఇవ్వాలని, రీ ఓపెన్ చేసే పరిస్థితి లేకుండా చూడాలని జాయింట్ కలెక్టర్ సేతు మాధవన్ తెలిపారు. వినతులు వచ్చిన రోజే అధికారులు ఓపెన్ చేయాలని, ఎక్కువగా రెవిన్యూ కు చెందిన వినతులే వస్తున్నాయని, తహసిల్దార్లు ఈ విషయంలో జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు. సోమవారం ప్రజా వినతులు పరిష్కార వేదిక లో భాగంగా సంయుక్త కలెక్టర్ సేతు మాధవన్, జిల్లా రెవెన్యూ అధికారి ఎస్.డి. అనిత ప్రజలనుంచి వినతులు స్వీకరించారు. మొత్తం 161 అర్జీలు అందగా, భూ సమస్యలకు సంభందించి రెవిన్యూ శాఖకు అత్యధికంగా 102,



వినతులు అందాయి. పింఛన్లు మంజూరు చేయాలని తదితర అంశాలపై డిఆర్డిఏకు 25 వినతులు అందాయి. మున్సిపాలిటీకి 14 , పంచాయితీ శాఖకు 06, విద్యా శాఖకు 4 అందగా, డి.పి.ఓ కు 10, వైద్య శాఖకు 4 అందాయి. మిగిలినవి ఇతర శాఖలకు చెందినవి.

# సుఖ దుఖాల బేరీజు

సంతోషం, దుఃఖం ఈ రెండిట్లో ఏది కలుగుతున్నా దానికి ప్రధాన కారణం సంబంధం.

మనకు సంబంధంలేని విషయాలు మన మనసుని స్పందింప చేయలేవు.

అందుకే గౌతమ బుద్ధుడు ప్రపంచాన్ని, వస్తువులను లేకుండా చేయలేము కనుక వాటితో మనము ఏర్పరుచుకున్న సంబంధాన్ని తొలగించుకోవాలని బోధించారు.

మనం పడే ఏ తపన అయినా సంతోషం పొందటం కోసం, దుఃఖాన్ని తగ్గించు కోవడం కోసమే.

అనునిత్యం మన అనుభవాలు ఈ రెండింటి మిశ్రమంగానే ఉంటున్నాయి.

మన ఇద్దరు పిల్లల్లో ఒకరికి మంచి మార్కులు వస్తే సంతోషం. మరొకరికి తక్కువ మార్కులు వస్తే బాధ.

మనకిష్టమైన చిన్ననాటి స్నేహితులు కలిస్తే సంతోషం, అప్పులవాడు ఎదురై అరిచాడన్న బాధ దుఃఖంగా సంభవిస్తుంటాయి

కారు ఉందన్న సుఖానుభూతితో పాటు అది రిపేర్ కు వచ్చినప్పుడు కలిగే దుఃఖానుభవం కూడా సిద్ధంగా ఉంటుంది.

పూర్తిగా దుఃఖాన్ని లేదా సంతోషాన్ని మాత్రమే అందించే రోజుఏదీ ఉండదు.

సంబంధ బాంధవ్యాలే సుఖ-దుఃఖాలను ప్రభావితం చేస్తాయి !

ప్రతి అనుభవంలోనూ మనం ఆపాదించుకునే మన ప్రమేయాన్ని తగ్గించుకుంటే క్రమంగా ఆ సంబంధం తగ్గుతుంది.

అంటే పరిధిచేత ఏర్పడే కర్తృత్వభావన పోతేసే మనం సుఖ-దుఃఖాలు నుండి విముక్తులం కాగలం .

## सीएम चंद्रबाबू ने की पीएम मोदी से मुलाकात

**दिल्ली (विशाखा समाचार) :** एपी के मुख्यमंत्री चंद्रबाबू ने हस्तिना के दो दिवसीय दौरे पर प्रधानमंत्री मोदी से मुलाकात की। दोपहर 1.30 बजे चंद्रबाबू एक विशेष विमान से हैदराबाद के बेगमपेट हवाई अड्डे से रवाना हुए और सीधे प्रधानमंत्री मोदी से मुलाकात की। वे हाल ही में आई बाढ़ के पीड़ितों की सहायता के लिए केंद्र से सहायता पर चर्चा कर रहे हैं। कथित तौर पर बंटवारे की गारंटी पर भी चर्चा हुई।



### उन्हें मरने से पहले चंद्रबाबू के साथ कम से कम एक फोटो लेना चाहते हैं

रेनिगुंटा का पीले बालों वाला सुरेंद्रबाबू (30) मानसिक रूप से विक्षिप्त है। हाल ही में लीवर कैंसर जोड़ा गया। चंद्रबाबू बचपन से ही सुरेंद्रबाबू के अनंत प्रशंसक हैं... वह मरने से पहले चंद्रबाबू के साथ कम से कम एक फोटो लेना चाहते हैं। इसकी जानकारी चंद्रबाबू को हो गयी। ब्रह्मोत्सव के अवसर पर श्रीवारा को रेशमी वस्त्र भेंट करते हुए उन्हें हवाई अड्डे पर बुलाया गया और सुरेंद्र बाबू से विशेष बातचीत की तथा फोटो ली। सरकार की ओर से कैंसर के इलाज के खर्च के लिए 5 लाख रुपये दिये गये हैं।



## फ्रेंड्स कॉमेडी क्लब हंसी का एक दंगा है

**विशाखापट्टनम (विशाखा समाचार) :** सप्ताह का पहला रविवार फ्रेंड्स कॉमेडी क्लब के मासिक मनोरंजन रात्रिभोज कार्यक्रम के हिस्से के रूप में एक हंसी शो है। द्वारका नगर सिविक लाइब्रेरी में क्लब के संस्थापक एमवी सुब्रमण्यम द्वारा आयोजित इस कार्यक्रम में कलाकारों ने कई हास्य दृश्य प्रस्तुत कर प्रभावित



किया। जबरदस्त प्रकाश, नंदी पुरस्कार विजेता डेविड राजू, एसएस नायडू, कुमारी, सेशु, भानु, राजू, अजुदी राजू और अन्य ने पेरिचोपुलु, डेय्यालु और फ्रिज जैसे नाटक प्रस्तुत किए। कलाकारों को सम्मानित कर स्मृति चिन्ह भेंट किये गये। इस अवसर पर स्टील प्लांट के सेवानिवृत्त महाप्रबंधक माल्याद्री, सोशल मीडिया के अध्यक्ष सूर्य मूर्ति, एनरिच के संस्थापक तिलक पटनायक, नानचारैया, वेंकटेश्वर राव गणेश और अन्य उपस्थित थे। रंगमंच कला के प्रोफेसर शशिभूषण को सम्मानित किया गया।

## केजीएच में सुभोजन नया भोजन आवास काउंटर

**विशाखापट्टनम (विशाखा समाचार) :** दक्षिण निर्वाचन क्षेत्र के मानद सांसद श्री वंशी कृष्ण श्रीनिवास जिन्होंने केजीएच में सुभोजन नया भोजन आवास काउंटर खोला।



हरे कृष्णा मूवमेंट टचस्टोन चौरिटीज के सौजन्य से आज केजीएच में दक्षिण निर्वाचन क्षेत्र के विधायकों द्वारा एक नए भोजन सुविधा काउंटर का उद्घाटन किया गया। इस अवसर पर केजीएच का दौरा करने वाले मानद विधायक वंशी कृष्ण श्रीनिवास का अधीक्षक डॉ. श्री शिवानंद और हरे कृष्ण आंदोलन के नेताओं ने गर्मजोशी से स्वागत किया। उन्होंने कहा कि यह एक अच्छा विकास है कि हरे कृष्णा मूवमेंट ने मरीजों की सुविधा के लिए इतना अच्छा कार्यक्रम आयोजित किया है। उन्होंने कहा कि वह केजीएच में नई इमारतों के साथ–साथ और अधिक सेवाएं प्रदान करने के लिए एक स्थानीय विधायक के रूप में काम करेंगे। बाद में, विधायक के सुझाव के अनुसार, श्री वेंकटपति राजू ने वंशी कृष्णा के हाथों आयोजकों को 10 हजार रुपये का चेक सौंपा, कार्यक्रम में केजीएच अधीक्षक डॉ शिवानंद, प्रिंसिपल राजू, पेद्दालु दास, स्थानीय नगरसेवक श्रीमती अप्पाला रत्नम, गठबंधन के नेता श्री शिव प्रसाद रेड्डी, सुश्री यज्ञश्री, सीएम रमना, सुश्री गायत्री, जोगी राजू, हरे कृष्ण आंदोलन के बुजुर्ग और केजीएच कर्मचारियों ने भाग लिया।

## श्रीवरी गरुड़ा सेवा के लिए 400 से भी अधिक बसे – ईओ श्यामल राव

**तिरुमाला (विशाखा समाचार) :** तिरुमाला तिरुपति देवस्थानम (टीटीडी) ईओ श्यामला राव ने कहा कि कलियुग के भगवान श्री वेंकटेश्वर स्वामी की गरुड़ सेवा के लिए व्यापक व्यवस्था की गई है। ब्रह्मोत्सवम के हिस्से के रूप में, मलयप्पास्वामी 8 तारीख को गरुड़ वाहन पर भक्तों से मिलेंगे। यह स्पष्ट किया उन्होंने कहा कि। APSRTC ने गरुड़ सेवा के लिए 400 से अधिक बसें चलाने की व्यवस्था की है।



हमने गरुड़ सेवा के लिए आने वाले भक्तों की सुरक्षा के लिए सुरक्षा व्यवस्था की है। श्रीवारी ब्रह्मोत्सवम के लिए 1200 टीटीडी सतर्कता कर्मी ड्यूटी पर रहेंगे। पुलिस विभाग के 3,800 लोग ड्यूटी पर हैं। उनमें से 1,500 गरुड़ सेवा के लिए काम कर रहे हैं। गरुड़ सेवा में भक्तों के शामिल होने की अपेक्षा है, महत्वपूर्ण जंक्शनों पर अन्नप्रसाद उपलब्ध है, सोशल मीडिया पर गलत प्रचार किया गया तो कड़ी कार्रवाई की जाएगी।

**कल्पवृक्ष वाहन पर भगवान शिव की महिमा**



तिरुमाला में सलात्तला ब्रह्मोत्सवम जोरों से चल रहा है। चौथे दिन सोमवार की सुबह कल्प वृक्ष वाहनसेवा का आयोजन किया गया। कल्पवृक्ष वाहन पर सवार स्वामी की शोभा देखकर भक्त रोमांचित हो उठे। सोमवार रात स्वामी के लिए सर्वभूपाल वाहनसेवा का आयोजन किया।

श्रीवारी ब्रह्मोत्सवम में एक प्रमुख कार्यक्रम गरुड़ वाहन सेवा मंगलवार रात को आयोजित की जाएगी। जे श्यामला राव, टीटीडी ईवो ने कहा कि ऐसी व्यवस्था की गई है कि लगभग दो लाख श्रद्धालु दीर्घाओं से इस वाहन सेवा को देख सकें। इनर रिंग रोड और आउटर रिंग रोड पर इंतजार कर रहे भक्तों को सुपथम, साउथ वेस्ट कॉर्नर गोविंदानिलयम नॉर्थ वेस्ट कॉर्नर और नॉर्थ ईस्ट गेट से दर्शन दिए जाएंगे।

## रतन टाटा की तबीयत बिगड़ी

**नई दिल्ली (विशाखा समाचार) :** रतन टाटा की तबीयत बिगड़ी, बीपी कम होने पर अस्पताल लाया गया, आईसीयू में भर्ती किया गया।

टाटा ग्रुप के दिग्गज रतन टाटा की तबीयत अचानक बिगड़ गई। इसके बाद उन्हें मुंबई के ब्रीच कैंडी अस्पताल में भर्ती कराया गया था। जानकारी के मुताबिक, रतन टाटा को गंभीर हालत में दोपहर 12रू30 बजे से 1रू00 बजे के बीच अस्पताल में भर्ती कराया गया था। उनका रक्तचाप बहुत कम था और उन्हें तुरंत आईसीयू में ले जाया गया जहां डॉ. अस्पी गोलवाला की देखरेख में शाहरुख का इलाज चल रहा है।



28 दिसंबर 1937 को तत्कालीन बंबई जो अब मुंबई के नाम से जाना जाता है। रतन टाटा का जन्म वहीं हुआ था. वह टाटा समूह के संस्थापक जमशेट जी टाटा के परपोते हैं। वह 1990 से 2012 तक समूह के अध्यक्ष और अक्टूबर 2016 से फरवरी 2017 तक अंतरिम अध्यक्ष थे। रतन टाटा समूह के धर्मार्थ ट्रस्टों के प्रमुख बने हुए हैं।

## पल्ला श्रीनिवास को आध्यात्मिक शुभकामनाएँ

**विशाखापट्टनम (विशाखा समाचार) :** तेलुगु देशम पार्टी के प्रदेश अध्यक्ष और गजुवाका विधायक पल्ला श्रीनिवास राव ने कहा कि उत्तरांध्र जिला. के लोगों के आराध्य देवता भक्तकोटि इलावेल्पु सिंहाचलम श्री वराह लक्ष्मी नृसिम्हास्वामी हैं। सिंहाचलम देवस्थानम के न्यासी बोर्ड के पूर्व सदस्यों, नेशनल एसोसिएशन ऑफ जर्नलिस्ट्स के सचिव और विशाखा इंटरनेशनल एयरपोर्ट सलाहकार परिषद के सदस्यों ने सोमवार को गंटला श्रीनुबाबू पल्ला श्रीनिवास से उनके आवास पर मुलाकात की और उन्हें सम्मानित किया। इस अवसर पर, सिम्हाद्रिनाधा ने श्रीनुबाबू पल्ला को ज्ञानिका प्रसाद सौंपा। पल्ला श्रीनिवास ने कामना की कि सर्व–गौरवशाली स्वामी का आशीर्वाद राज्य के सभी लोगों पर बना रहे कि सिंहाचलम श्री वराहलक्ष्मी नृसिंह स्वामी में दो अवतारों का संयोजन विशेष है। बाद में श्रीनु बाबू ने उनसे पत्रकारों की लंबित समस्याओं का जिक्र किया। इस मौके पर गंटला श्रीनुबाबू ने कहा कि पल्ला श्रीनिवास ने सकारात्मक प्रतिक्रिया दी और कहा कि मुख्यमंत्री चंद्रबाबू नायडू के नेतृत्व में जल्द ही सभी समस्याओं का समाधान किया जाएगा।




## शोक पत्रिका



**मान्यवर,**

अत्यंत दुखः के साथ भारी मन से आपको सूचित कर रहे हैं
कि मेरे पुत्र नितिन चौबे का आकस्मिक निधन दिनांक 4/10/2024
दिन शुक्रवार को हो गया है।
दिवंगत आत्मा की शांति हेतु कार्यक्रम इस प्रकार है।

**कार्यक्रम**

**दशगात्र** : 14/10/2024, दिन सोमवार
**तेरहवीं** : 17/10/2024, दिन गुरुवार, दोपहर 1 बजे से शाम 5 बजे तक
**स्थान** : म.नं.1, एकता विहार, अनमोल सुपर बाजार के पास, महावीर नगर, रायपुर (छ.ग.)

शोक बैठक प्रतिदिन सायंकाल 5 से 7
निज निवास पर रखी जायेगी

**शोक संतप्त परिवार**
आर. यू. खान (ससुर)
अहसान खान (साला)
एवं समस्त शोक संतप्त परिवार

LOCATION

**शोकाकुल**
राजेन्द्र प्रसाद चौबे (पिता)
तनु चौबे (पत्नी)
आस-आरिस चौबे (पुत्र)
प्रियंका चौबे (बहन)
एवं समस्त शोकाकुल परिवार

संपर्क सूत्र
**7049419575 (सूरी), 9893732786(अहसान)**


## डेढ़ करोड़ का गांजा जब्त

**विशाखापट्टनम (विशाखा समाचार) :** विजयवाड़ा पुलिस ने करीब डेढ़ करोड़ का गांजा जब्त किया। गांजा ने एक बार फिर एपी में हड़कंप मचा दिया है। अधिकारियों ने सोमवार को विजयवाड़ा में कृष्णावरम टोल प्लाजा पर निरीक्षण किया। इस चेकिंग के दौरान दो गाड़ियों में भारी मात्रा में गांजा बरामद किया गया। अधिकारियों ने 1.61 करोड़ रुपये मूल्य का 808 किलाग्राम गांजा जब्त किया है। गांजा परिवहन करते तीन लोगों को गिरफ्तार किया गया।



## मध्य प्रदेश में 188 साल का बुजुर्ग

**विशाखापट्टनम (विशाखा समाचार) :** सियाराम बाबा, एक 188 वर्षीय व्यक्ति जो मध्य प्रदेश के पास एक गुफा से बाहर आए थे। स्थानीय लोगों का कहना है कि वह राम के भक्त थे और एमपी के भट्याण आश्रम में रहकर प्रतिदिन 21 घंटे रामायण पढ़ते थे। स्थानीय लोगों ने बताया कि उन्होंने पहले अपने पैरों पर 10 वर्षों तक कठोर तपस्या की थी।



## बाल विवाह को कभी बढ़ावा न दें

**विशाखापट्टनम (विशाखा समाचार) :** जिलाधिकारी ने संयुक्त कलक्टर, आईसीडीएस पीडी एवं अन्य अधिकारियों के साथ पोस्टर का अनावरण किया।




किसी भी परिस्थिति में किसी को भी बाल विवाह को बढ़ावा नहीं देना चाहिए, जिला कलेक्टर एम.एन. हरेंधीरा प्रसाद ने कहा। बाल विवाह अधिनियम–2006 के अनुसार, 18 वर्ष से कम उम्र की लड़की और 21 वर्ष से कम उम्र के लड़के का विवाह कानूनन अपराध है। संयुक्त समाहर्ता के मयूर अशोक ने जिला राजस्व अधिकारी के मोहन कुमार और आईसीडीएस पीडी जयदेवी के साथ सोमवार की सुबह समाहरणालय सभाकक्ष में आयोजित पीजीआरएस में बाल विवाह पर एक पोस्टर का अनावरण किया।

इस मौके पर उन्होंने कहा कि बाल विवाह से कई नुकसान होते हैं। उन्होंने कहा कि अगर कोई दोषी पाया गया तो उसे दो साल तक की कैद और जुर्माना लगाया जाएगा और गैर जमानती मुकदमा दायर किया जाएगा। कहीं भी बाल विवाह होने पर 1098 टोल फ्री नंबर पर कॉल कर शिकायत करने की सलाह दी जाती है। आईसीडीएस पीडी जयदेवी एवं अन्य अधिकारियों ने भाग लिया।

## कमल बैद को विशाखापत्तनम में वॉकर इंटरनेशनल डिस्ट्रिक्ट 101 द्वारा सम्मानित किया गया।

**विशाखापट्टनम (विशाखा समाचार) :** विशाखापट्टनम वॉकर इंटरनेशनल डिस्ट्रिक्ट 101 की तीसरी कैबिनेट बैठक में वॉकर कमल बैद ने पिछले पांच वर्षों से अंतरराष्ट्रीय और जिला स्तर पर जो पहचान बनाई है, वह अविस्मरणीय है। उक्त जानकारी देते हुए डिस्ट्रिक्ट गवर्नर श्री रंगाराव ने कमल बैद का जबरदस्त सम्मान किया. सभी जिलों से आये सैकड़ों सदस्यों ने उनके प्रति जो सम्मान प्रकट किया वह सचमुच अविस्मरणीय है। कई सदस्यों ने उन्हें गले लगाकर बधाई दी।



**विशाखासमाचार** हिंदी पृष्ठ में अपनी विज्ञापन, न्यायालय नोटिस, नाम सुधार, निविधा अनुसूचना, अनूदित कार्य, अन्य के लिए संपर्क करें - कें.वी.शर्मा- 7075408286, राघवेंद्र मिश्रा - 8464006295.

# విమ్స్‌లో అత్యాధునిక వైద్య సేవలు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆరిలోవ ప్రాంతానికి చెందిన జగన్నాధ రావు (70) బ్రెయిన్ స్ట్రోక్ గురికావడంతో ఒక్కసారిగా పక్షవాతం తో కుప్పకూలిపోయాడు.. నిరుపేద కుటుంబానికి చెందినటువంటి జగన్నాధరావును నేరుగా విమ్స్ ఆస్పత్రికి తీసుకొని వచ్చారు.. న్యూరో మెడిసిన్ వైద్యులు ఆ రోగిని పరీక్షించి అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించి బ్రెయిన్ స్ట్రోక్ కు గురైనట్లు గుర్తించారు దీనితో ఆయన కోలుకోవడానికి 55 వేల రూపాయలు విలువచేసిన ఇంజక్షన్ అందించి ఆరోగ్యం కుదుటపడేలా చేశారు.. దీంతో వారం రోజుల్లోనే పూర్తిగా కోల్కొని డిశ్చార్జ్ ఇంటికి వెళ్లారు.. ఇలా అనేక అత్యాధునిక వైద్య సేవలకు విమ్స్ ఆసుపత్రి కేరాఫ్ అడ్రస్ గా నిలుస్తుంది.. విమ్స్ ఆస్పత్రిలో అందుబాటులో ఉన్న అత్యాధునిక వైద్య సేవల వివరాలను సోమవారం విమ్స్ డైరెక్టర్ డాక్టర్ కే రాంబాబు మీడియాకు వివరించారు.

**మూడు గంటల గోల్డెన్ అవర్**

బ్రెయిన్ స్ట్రోక్ గురై కుప్పకూలిపోయిన వారికి గోల్డెన్ అవర్ గా మూడు గంటల సమయం ఉంటుందన్నారు.. ఆ సమయం లోపల రోగ్ కి సిటీ స్కాన్ నిర్వహించి ఇంజక్షన్ చేయటం వలన ప్రాణాపాయం నుంచి కోల్కొని ఆరోగ్యవంతులు కావచ్చు అన్నారు.. వేల రూపాయల ఖర్చుతో కూడుకున్నటువంటి ఈ వైద్య సేవలు విమ్స్ హాస్పటల్లో ఉచితంగా అందుబాటులో ఉన్నాయన్నారు.

**ఆరు నెలలలో 1016 ఎండోస్కోపీలు**

ప్రైవేట్, కార్పొరేట్ ఆసుపత్రిలో మూడు వేల నుంచి 30 వేల వరకు ఉండే ఎండోస్కోపీలు.. కొలమస్కోపి.. ఈ ఆర్ సి పి.. ఎండో అల్ట్రా సోనోగ్రఫీ.. విమ్స్ ఆసుపత్రి నందు ఉచితంగా రోగులకు చేయటం జరుగుతుందన్నారు.. గడిచిన ఆరు నెలల్లో 1016 ఎండోస్కోపీలను ఉచితంగా నిర్వహించడం జరిగిందన్నారు..

**ఎండోస్కోపిక్ ద్వారా న్యూరో సర్జరీలు**

రాష్ట్రంలో ఏ ప్రభుత్వ ఆసుపత్రిలో లేని విధంగా ఎండోస్కోపిక్ ద్వారా న్యూరో సర్జరీ శాస్త్ర చికిత్సలను విమ్స్ ఆస్పత్రిలో నిర్వహించటం జరుగుతుందన్నారు.. లాప్రోస్కోపీ ద్వారా సర్జరీలు చేయటం వలన సర్జరీ కోత కుట్లు లేకుండా లాప్రోస్కోపిక్.. యు బి ఈ టెక్నిక్ ఎండోస్కోపిక్ డిసెక్టమి, పిట్యూటరీ సర్జరీలు, రోబోటిక్ సర్జరీలను చేయటం జరుగుతుందన్నారు. ఇటువంటి శాస్త్ర చికిత్సల చేయటం రాష్ట్రంలో మొదటి ప్రభుత్వ ఆసుపత్రిగా విమ్స్ గుర్తింపు పొందింది అన్నారు..

**సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజీలో అత్యాధునిక సేవలు**

సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజీ విభాగంలో క్లిష్టమైన సర్జరీలను అనగా లాప్రోస్కోపీ ద్వారా లివర్ అండ్ బిలియారీ ట్రాక్ట సర్జరీలు, స్ప్లినోరీనల్ షంట్, లాప్ స్ప్లినెక్టమి, గాస్ట్రెక్టమి ఏసోఫేజెక్టమి, డిస్టల్ పాంక్రియటెక్టమి, లాప్ కొలొరెక్టల్ ఆపరేషన్.. డయాఫ్రగ్మటిక్ హెర్నియాస్ వంటి శాస్త్ర చికిత్సలు చేయటం జరుగుతుందన్నారు.. ఈ వైద్య సేవలను ఉత్తరాంధ్ర ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.

# ప్రజా ఉద్యమ కేంద్రంగా ఏచూరి స్మారక భవనం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ప్రజా ఉద్యమ కేంద్రంగా సిపిఎం విశాఖ జిల్లా కార్యాలయం కామ్రేడ్ సీతారాం ఏచూరి స్మారక భవనం పేరుతో నిర్మించడం చాలా అభినందనీయమన్నారు.

మద్దిలపాలెం కళాభారతి వద్ద ఉన్న సిపిఎం జిల్లా కార్యాలయం నిర్మాణ ప్రారంభానికి ముఖ్య అతిథిగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు పాల్గొన్నారు. ముందుగా సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం భవన స్థలంలో ఇటుక సిమెంటు వేసి నిర్మాణాన్ని ప్రారంభించారు. వి శ్రీనివాసరావు మాట్లాడుతూ విశాఖ జిల్లా ఉద్యమంతో సీతారాం ఏచూరికి అనుబంధం ఉందన్నారు. విశాఖ జిల్లాలో ఉన్న ప్రభుత్వరంగ పరిశ్రమలను ప్రైవేటుపరం కాకుండా ప్రభుత్వ రంగంలోనే కొనసాగేందుకు ఏచూరి కీలక పాత్ర పోషించారన్నారు. 2015 విశాఖ జిల్లాలో జరిగిన సిపిఐఎం అఖిలభారత మహాసభలలో సీతారాం ఏచూరి జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారని గుర్తు చేశారు. అందుకు ఆయన పేరుతో దేశంలోనే మొట్టమొదట కార్యాలయం విశాఖ జిల్లా కార్యాలయమే అవుతుందని, దీనికి రాష్ట్ర కమిటీ అభినందనలు తెలియజేస్తుందన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్, షిప్ యార్డ్, బి హెచ్ పి వి వంటి ప్రభుత్వ రంగ సంస్థలను ప్రభుత్వాలు అమ్మేయడానికి, ప్రైవేటీకరించడానికి తీవ్ర ప్రయత్నాలు చేస్తే వాటిని అడ్డుకోవడంలో సీతారాం ఏచూరి కృషి సల్పారన్నారు. ఇప్పటికే ఈ భవనం ట్యూషన్ సెంటర్, కుట్టు మిషన్ కేంద్రం, మెడికల్ క్యాంపులకు నిలయంగా నిలిచి పిఠాపురం కాలనీ చుట్టుపక్కల ప్రజలకు అండగా నిలిచిందన్నారు. ఈ భవనాన్ని అతి త్వరలో పూర్తి చేయటానికి పార్టీ యంత్రాంగం పూనుకోవాలని పిలుపునిచ్చారు.

సిపిఎం సీనియర్ నాయకులు సిహెచ్ నర్సింగరావు, ఎంవిఎస్ శర్మ, వీఎస్ పద్మనాభ రాజు లు మాట్లాడుతూ విశాఖ జిల్లా కార్మిక వర్గ ఉద్యమం దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ కోసం సిపిఎం జాతీయ నాయకులు అనేక మంది కృషి చేస్తున్నారని, సిపిఎం లోక్ సభ, రాజ్యసభ సభ్యులు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా గళం ఎత్తుతున్నారన్నారు. విశాఖపట్నం కార్పొరేషన్ లో సిపిఎం కార్పొరేటర్ గా డాక్టర్ బి గంగారావు ఒక్కరే ఉన్నప్పటికీ స్టీల్ ప్లాంట్ పరిరక్షణ కోసం అన్ని రాజకీయ పార్టీలను ఐక్యం చేయడంలోనూ, కార్పొరేషన్ కౌన్సిల్లో ఎజెండా పెట్టించి ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా తీర్మానం చేయించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని గుర్తు చేశారు. ప్రభుత్వాలు ప్రజలపై వేస్తున్న పనుల భారాలకు వ్యతిరేకంగా ఉద్యమిస్తున్నారన్నారు షిప్ యార్డ్ కార్మికుల సహాయంతో జగదాంబ వద్ద గల నండూరి ప్రసాద్ రావు భవన స్థలాన్ని కొనుగోలు చేసుకున్నామని, తర్వాత కాలంలో అ భవనాన్ని నిర్మించుకొని కార్మిక వర్గ ఉద్యమ కేంద్రంగా పనిచేస్తుందన్నారు. డాబాగార్డెన్ లో ఉన్న అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రం నిర్మించుకొని సాంస్కృతిక ఉద్యమ కేంద్రంగా, వామపక్ష, లౌకిక, ప్రజాస్వామ్య వాదులకి వేదికగా తీర్చిదిద్దడానికి విశాఖపట్నం ప్రజానీకం తమ ఆర్థిక సహాయ సహకారాలు అందించారని గుర్తు చేశారు. అదే స్పూర్తితో ఏచూరి స్మారక భవనాన్ని కూడా పూర్తి చేయడానికి సహాయ సహకారాలు అందించాలని కోరారు.

సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి ఎం జగ్గ నాయుడు అధ్యక్షత వహించిన ఈ సభలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కే లోకనాథం, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు డాక్టర్ బి గంగారావు, ఆర్ కె ఎస్ వి కుమార్, బొట్టా ఈశ్వరమ్మ, బి పద్మ తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు తమ వంతుగా ఆర్థిక సహాయాన్ని ప్రకటించారు.

# విశాఖపట్నంలో స్పెషాలిటీ ఫ్యాషన్ బ్రాండ్ బిగ్ హలో 17వ స్టోర్ ప్రారంభం

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ప్లస్ సైజ్ దుస్తులు విరివిగా లభించే అగ్రగామి బ్రాండ్ బిగ్ హలో తమ 17వ స్టోర్ ను విశాఖపట్టణంలో ప్రారంభించింది. నగరంలోని ముఖ్యమైన ప్రదేశంలో ఏర్పాటు చేసిన ఈ స్టోర్ చక్కటి ఇంటీరియర్ డిజైన్ తో వినియోగదారులను ఆకర్షించేలా ఉంది.

విశాఖపట్టణంలో ఏర్పాటు చేసిన ఈ స్టోర్ లో ప్లస్ సైజ్డ్ పురుషులు, మహిళలకు కావాల్సిన అందమైన, మంచి క్వాలిటీ గల ఫ్యాషన్ దుస్తులు లభిస్తున్నాయి. ఎత్నిక్ వియర్ దుస్తులతో పాటు వెస్టర్న్ వియర్ దుస్తులు కూడా ఈ స్టోర్ లో అందుబాటులో ఉన్నాయి. సాధారణంగా ధరించే దుస్తులు, ఆఫీసు వెళ్లేందుకు ధరించే దుస్తులు, శుభకార్యాలకు ధరించే దుస్తులు మరియు ట్రెండీ దుస్తుల సరికొత్త కలెక్షన్ ఆన్లైన్ ద్వారా కూడా కొనుగోలు చేసుకోవచ్చని స్టోర్ యాజమాన్యం పేర్కొంది.

చక్కటి ఇంటీరియర్ డిజైనింగ్ తో కస్టమర్లను మరింతగా ఆకట్టుకునేలా ఈ స్టోర్ ను ఏర్పాటు చేయడం విశేషం. భారతదేశంలోనే మొదటిసారిగా తమ కస్టమర్లు సౌకర్యవంతంగా కూర్చొని షాపింగ్ చేసేలా పెద్ద స్టోర్ ను ఏర్పాటు చేసిన తొలి బ్రాండ్ గా బిగ్ హలో నిలిచింది. దీంతోపాటు, బిగ్ హలో స్టోర్.. క్రెడిట్ పాయింట్స్ విషయంలోనూ కస్టమర్లకు వినూత్న స్కీమ్ ను తీసుకొచ్చింది. కేవలం దుస్తులను ట్రయల్ చేయడం ద్వారా వినియోగదారులు ఉచిత క్రెడిట్ పాయింట్స్ పొందే సౌకర్యం కల్పించడం గమనార్హం.

ఈ కొత్త స్టోర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా అబ్సల్యూట్ బ్రాండ్స్ అండ్ రిటైల్ ప్రైవేట్ లిమిటెడ్

(ఏబీఆర్పీఎల్) వ్యవస్థాపకుడు మరియు సీఈఓ విష్ణు ప్రసాద్ మాట్లాడుతూ, "ప్లస్ సైజ్డ్ కస్టమర్లను దృష్టిలో ఉంచుకుని మా 17వ స్టోర్ ను విశాఖపట్టణంలో ప్రారంభించడం ఆనందంగా ఉంది. దేశంలోనే ప్లస్ సైజ్డ్ కేటగిరీ వారికోసం ఏర్పాటు చేసిన తొలి బ్రాండ్ గా బిగ్ హలో నిలిచింది. అందుకే వినియోగదారుల నుంచి కూడా దీనికి మంచి స్పందన లభిస్తోంది. పెద్ద సైజు దుస్తులు కావాలనుకునే వారికి మంచి ఫ్యాషన్ దుస్తులు లభిస్తుండటం వల్ల ఈ స్టోర్ కు క్రమంగా ఆదరణ పెరుగుతోంది." అని అన్నారు.

విష్ణు ప్రసాద్, ఏబీఆర్పీఎల్ వ్యవస్థాపకుడు మరియు సీఈఓ. సందర్భాన్ని బట్టి, మూడ్ ను బట్టి, బాడీ ఆకారానికి తగిన దస్తులు ధరించేలా బిగ్ హలో స్టోర్ లో దుస్తులు లభిస్తాయి. షర్ట్స్, టీ షర్ట్స్, పాంట్స్, జీన్స్, చీనోస్, పార్ట్స్, ట్లేజర్స్, కుర్తాలు, ఎత్నిక్ బాటమ్ వియర్, బంద్ గలాస్ వంటి దుస్తులు ఇక్కడ అందుబాటులో ఉన్నాయి. బెల్టులు, టైలతో పాటు ఇతర వస్తువులు కూడా అందుబాటులో ఉండటం విశేషం.

ఈ సరికొత్త స్టోర్ ఏర్పాటుతో బిగ్ హలో దక్షిణ భారతదేశంలోని 18 ముఖ్యమైన ప్రదేశాల్లో అడుగుపెట్టినట్లు అయింది. చెన్నై, బెంగళూరు, హైదరాబాద్, విజయవాడ, గుంటూరులో ఇప్పటికే స్టోర్లు ఉన్నాయి. అయితే అబ్సల్యూట్ బ్రాండ్స్ మరియు రిటైల్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో బిగ్ హలో స్టోర్స్ ఏర్పాటు జరుగుతోంది.

ఏడాది కాలంలో 50 కొత్త స్టోర్ లను ఏర్పాటు బిగ్ హలో చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. ప్రస్తుతం దక్షిణాది రాష్ట్రాలైన తమిళనాడు, కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ మరియు కేరళలోనే వీరి స్టోర్స్ ఉన్నాయి. రానున్న రోజుల్లో దేశవ్యాప్తంగా విస్తరించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి.

# ప్రజా వినతులకు సంతృప్తికర స్థాయిలో పరిష్కారం చూపండి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్)గా వచ్చే ప్రజా వినతులకు సంతృప్తికర స్థాయిలో పరిష్కారం చూపాలని, అవసరమైతే ప్రజలతో నేరుగా మాట్లాడాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ అధికారులను ఆదేశించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ కేసులు రీ–ఓపెన్ కావడానికి వీలులేదని పేర్కొన్నారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులపై నిర్ణీత గడువులో ఆడిట్ నిర్వహించుకోవాలని, సమీక్షించుకుని త్వరితగతిన చర్యలు తీసుకోవాలని సూచించారు. కలెక్టరేట్ మీటింగు హాలులో సోమవారం నిర్వహించిన పి.జి.ఆర్.ఎస్.లో పాల్గొన్న ఆయన వివిధ అంశాలపై అధికారులకు మార్గదర్శకాలు జారీ చేశారు. కోర్టు కేసులు, పి.జి.ఆర్.ఎస్., ఇంటర్ డిపార్ట్మెంటల్ అంశాలపై సమీక్షించి సూచనలు చేశారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ చివరి నిమిషంలో కాకుండా ముందు నుంచే ప్రజా ఫిర్యాదులపై స్పందించాలని, అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. మండల స్థాయి అధికారులు గ్రీవెన్స్ డే నాడు తప్పకుండా కార్యాలయాల్లో అందుబాటులో ఉండాలని, ప్రజల నుంచి వినతులు స్వీకరించి మండల స్థాయిలోనే పరిష్కరించాలని ఆదేశించారు. సి.ఎం.ఓ.లో నమోదు అయ్యే ఫిర్యాదులపై కూడా నిర్ణీత కాలంలో చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే ప్రభుత్వ శాఖల పరిధిలో నమోదైన కేసుల విషయంలో అప్రమత్తంగా ఉండాలని, త్వరితగతిన స్పందించాలని చెప్పారు. పెండింగ్ అంశాలపై అక్టోబర్ 31లోగా కౌంటర్ ఫైల్స్ దాఖలు చేసి నివేదిక అందించాలని, ఈ – ఆఫీసు విధానం ఫాలో అవ్వాలని సూచించారు. ఇంటర్ డిపార్ట్మెంటల్ ఇష్యూస్పై మాట్లాడిన కలెక్టర్ సమస్యలుంటే పరిష్కరించుకోవాలని.. పరస్పరం సహకారం అందించుకొని ముందుకు సాగాలని హితవు పలికారు.

**వివిధ అంశాలపై 208 ఫిర్యాదులు**

సోమవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్.)లో ప్రజలు వివిధ సమస్యలపై 208 వినతులు సమర్పించారు. వాటిలో 91 రెవెన్యూవి ఉండగా, జీవీఎంసీకి చెందినవి 73, పోలీస్ విభాగానికి సంబంధించినవి 15, ఇతర శాఖలకు చెందినవి 29 ఉన్నాయి.

జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ తో పాటు, జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, జిల్లా రెవెన్యూ అధికారి కె. మోహన్ కుమార్, విశాఖపట్నం ఆర్డీవో పి. శ్రీలేఖ ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# క్వాలిటీ ఎడ్యుకేషన్‌లో క్యాంపెయిన్‌లో బ్యాగ్‌లు పంపిణీ




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖ చిల్డ్రన్స్ క్లబ్‌లో సభ్యులుగా ఉన్న పెందుర్తి పరిసర ప్రాంతాలలో ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు 100 స్కూల్/కాలేజ్ బ్యాగులు పంపిణీ చేశారు. పెందుర్తిలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో జరిగిన ఈ కార్యక్రమంలో కన్సెర్న్ మేనేజింగ్ ట్రస్టీ డాక్టర్ పికె జోస్ ప్రసంగిస్తూ 5 జిల్లాల్లోని 35 మండలాల్లో నైపుణ్యాభివృద్ధి, విద్య, పర్యావరణం మరియు ఆరోగ్య సంరక్షణ రంగాలలో వివిధ కార్యక్రమాలను వివరించారు. నాణ్యమైన విద్యను ప్రోత్సహించేందుకు లెర్నింగ్ మెటీరియల్స్ పంపిణీ, ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు స్కాలర్షిప్, క్రీడలు మరియు ఆటల వస్తువులు, యూనిఫాంలు, శీతాకాలపు దుస్తులు, మౌలిక సదుపాయాలకు మద్దతు వంటి అనేక చర్యలు చేపట్టింది. విశాఖ చిల్డ్రన్స్ క్లబ్ వ్యవస్థాపకులు విద్యకు మద్దతుగా అంకితభావంతో కార్యకలాపాలను ప్రశంసించారు. ముఖ్యంగా ఆర్థికంగా వెనుకబడిన వర్గాల పిల్లలు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఇతర ప్రముఖులు డా.ఎస్.చంద్ర శేఖర్, ప్రిన్సిపాల్ విఆర్ఎల్ మూర్తి, డాక్టర్ ఎం.నాగమణి మరియు బి.శేష సాయి. వైజాగ్ చిల్డ్రన్స్ క్లబ్ ప్రాతినిధ్యం వహించింది డా. కె. రమా ప్రభ, కె. సుశీల, సతీష్ & రమణి. తదితరులు పాల్గొన్నారు.

# అన్నా క్యాంటీన్‌లో గంటా ఆకస్మిక తనిఖీ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన అన్నా క్యాంటీన్ ల పనితీరును ఈరోజు మధ్యాహ్నం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు భీమిలిలో ఆకస్మికంగా తనిఖీ చేసి, అక్కడే భోజనం చేశారు. రుచి పరంగా సంతృప్తికరంగా ఉండడమే కాకుండా పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచారని ఆయన నిర్వాహక సిబ్బందితో అన్నారు. అక్కడే భోజనం చేస్తున్న కొంతమందితో మాట్లాడారు. పేదవాడికి 5/– కే కడుపు నిండా మంచి భోజనం అందిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును వారందరూ ప్రశంసించారు.

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839, 9160190123
Hyderabad (Sai Ganesh) : Cell : 9030841841, Kakinada (K.B. Ramarao): Cell: 9949413661, Parawada (satyanarayana): Cell: 77804 33919, Srikakulam : Cell: 70321 98574, Bheemili (D.V.Chalapathi Rao) : Cell: 9849603258,
Office (Raghunath) : 7013785256. Arilova (D.Venkatesh) : 73825 85777. Maddilapalem (G.Raamakrishna) : 99084 24231, Yelamanchili (P.S.N. Murthy) : 83095 38789 Anakapalli (M.Krishna Rao) : 63023 75539
Paderu (P.Ravi Kumar) : 94908 12271 Parvathipuram (S.S.Naidu) : 94900 27519 Chintapalli (Srinivas) : 94923 40861 Chodavaram (BVR Murthy) : 81431 22188

గమనిక : ఇక్కడ ఇవ్వబడిన పేర్లు కలిగిన వారిని మాత్రమే విశాఖ సమాచారమ్ దినపత్రికకు విలేఖరులుగా గుర్తించవలెను. ఇక్కడ పేరు లేకుండా ఎవరైనా విశాఖ సమాచారమ్ ప్రతినిధిగా చెబితే నమ్మవద్దు.